తీన్మార్
తెలుగు దినపత్రిక

## ప్రభుత్వ ప్రచార సాధనంగా యుజిసి

విద్యార్థులందరిలో ఒక విమర్శనాత్మక సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడం యూనివర్సిటీల పని. అందుకే, యూనివర్సిటీలు ఒకే విషయం పైన భిన్నాభిప్రాయాలను, భిన్న వైఖరులను విద్యార్థులకు పరిచయం చేస్తాయి. ప్రతీ భావాన్ని, ప్రతీ ఆలోచనను పరిశీలించడానికి విద్యార్థులకు మేధో పరమైన సాధనాలను లేదా విధానాలను సమకూర్చిపెట్టడం వాటి బాధ్యత. అధ్యాపకునికి తనకంటూ ఒక స్వంత అభిప్రాయం ఉండవచ్చు, కానీ అది విద్యార్థులు అంగీకరించకుండా ఉండలేని అధికారిక అభిప్రాయం కాదు. కానీ, ఇప్పుడు ప్రస్తుత ప్రభుత్వ భావజాలంపై ఏకాభిప్రాయాన్ని సృష్టించి, ఏకాభిప్రాయాన్ని నిర్మించాలని యుజిసి యూనివర్సిటీల్ని అడుగుతుండడంతో అక్కడ ఎలాంటి భిన్న స్వరానికి చోటు లేదు. ఇది యూనివర్సిటీలు చేయాల్సిన పనికి ఖచ్చితంగా వ్యతిరేకం. ఉన్నత విద్యాసంస్థలు, విద్యార్థులు, అధ్యాపకుల కోసం ధ్యాన సమావేశాలను నిర్వహించాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) కోరుకుంటున్నది. శ్రీ శ్రీ రవిశంకర్ ఏజెన్సీ 'ద ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్' అభివృద్ధిపరచిన ధ్యాన విధానాన్ని అనుసరించాలని నవంబర్ 24న జారీ చేసిన సర్క్యుల ర్‌లో యుజిసి స్పష్టం చేసింది. ఆ సంస్థకు ప్రచారం కల్పించే సంస్థగా యుజిసి మారిందేమిటని ప్రతీ ఒక్కరూ ఆశ్చర్యపోతున్నారు. ఇంతకు ముందు ఇలాంటి ఆజ్ఞలు ఆశ్చర్యాన్ని కలిగించేవి. యూనివర్శిటీలో ఎటువంటి కార్యక్రమాలను, సెమినార్లను నిర్వహించాలనే ఆదేశాలు జారీ చేయడం యుజిసి పని కాదు. ఉన్నత విద్యను ప్రోత్సహించడం, ఉన్నత విద్యారంగాన్ని సమన్వయపరచడం, ఉన్నత విద్యా శ్రేష్టతను, స్థాయిని నిలబెట్టే విధంగా యుజిసి ఆదేశాలు ఉండాలి. విద్యార్థులకు ఏం బోధించాలి? ఎలాంటి కోర్సులకు రూపకల్పన చేయాలి? విద్యార్థులనెలా చేర్చుకోవాలి? అధ్యాపకు లనెలా నియమించుకోవాలి? యూనివర్సిటీ బయట నిర్వహించాల్సిన కార్యక్రమాలు ఏమిటి? లాంటి అంశాలను యూనివర్సిటీలు వేటికవి నిర్ణయించుకోవాల్సి ఉంటుంది. ఎలాంటి సమావేశాలను, సెమినార్లను, సాంస్కృతిక కార్యక్రమాలను వివిధ శాఖలు నిర్వహించాలనే విషయాల్ని నిర్ణయించే స్వేచ్ఛ యూనివర్సిటీలకు ఉంటుంది. ఇలాంటి అన్ని విషయాల్లో యూనివర్సిటీలు పూర్తి స్వతంత్రంగా ఉంటాయి. ప్రతీ యూనివర్సిటీ స్వంత చట్టాల ద్వారా నిర్వహింపబడుతుంది కాబట్టి, యూనివర్సిటీ సంబంధిత విషయాల్లో యుజిసి ఎట్టి పరిస్థితుల్లోనూ జోక్యం చేసుకోకూడదు. అంతేకాక, ఇలాంటి ఆదేశాలను జారీ చేయడం కోసం యుజిసిని ఏర్పాటు చేయలేదు. యూనివర్శిటీ చట్టాలను పరిశీలిస్తే ఆఖరికి ప్రభుత్వానిక్కూడా వాటి వ్యవహారాల్లో జోక్యం చేసుకోకూడదని మనకు స్పష్టమవుతుంది. ఈ పరిస్థితి 2014 నుండి మారుతూ వస్తున్నది. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ధ్యాన కార్యక్రమాలను యుజిసి ఎలా ప్రోత్సహిస్తుందని ఆశ్చర్యపోతున్నవారు, గడచిన 8 సంవత్సరాల్లో యుజిసి రికార్డ్‌ను చూడాలి. భారత ప్రభుత్వ కార్యక్రమాలు లేదా పాలక పార్టీ సైద్ధాంతిక కార్యక్రమాలు లేదా దాని ప్యాట్రన్ ఆరెస్సెస్ కోసం ప్రచారకర్తగా యుజిసి పని చేస్తున్నది. 2014 లో నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి ఇలాం టి కార్యక్రమాలు ఒకదాని తరువాత ఒకటి వరుసగా జరుగుతూనే ఉన్నాయి. అవి అక్టోబర్ 2న నిర్వహించబడే స్వచ్ఛ భారత్ దివస్ తో ప్రారంభమై వెంటనే సర్దార్ వల్లభాయ్ పటేల్ పుట్టినరోజైన అక్టోబర్ 31న నేషనల్ యూనిటీ డే ను, అటల్ బిహారీ వాజ్‌పేయి పుట్టినరోజైన డిసెంబర్ 25న గుడ్ గవర్నెన్స్ డే ను, జూన్ 21న యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం దృష్టిలో విద్యార్థుల్లో, అధ్యాపకుల్లో జాతీయవాదం లేదా దేశభక్తి లోపించింది. దేశభక్తికి, ధైర్యసాహసాలకు మధ్య ఉండే సంబంధం అందరికీ తెలిసిందే. దేశభక్తి గురించి సైనికుని కంటే ఎవరికి ఎక్కువ తెలుసు? సైన్యం పట్ల గౌరవం పెంపొందించడానికి యూనివర్సిటీలలో ధైర్యసాహసాల కుడ్యాలను ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కుడ్యాలపై పరమవీరచక్ర లాంటి అవార్డులు పొందిన సైనికుల చిత్రాలుండాలట. అది కూడా సరిపోక, ప్రతీ యూనివర్సిటీ క్యాంపస్‌లో జాతీయ జెండాను శాశ్వతంగా ఏర్పాటు చేయా లని ప్రభుత్వం ఆజ్ఞలు జారీ చేసింది. అలాంటి కార్యక్రమాల ఫోటోలు, వీడియోల్ని తప్పకుండా యుజిసికి, మంత్రిత్వ శాఖకు విధిగా పంపాలి. ఆ ఆజ్ఞలను సూచనలుగానే పంపించారు కాబట్టి అధ్యాపకులు వాటికనుగుణంగా వ్యవహరిస్తారో లేదోనని యుజిసి సందేహిస్తున్నది. కాబట్టి ఆ ఆజ్ఞలు పాటిస్తారనే హామీ కోసం ప్రతీ కార్యక్రమాన్ని రికార్డ్ చేసి ఆయా సంస్థల వెబ్‌సైట్లో పెట్టాలి. హిందూత్వ జాతీయవాద భావజాలాన్ని ప్రచారం చేస్తూ... యూనివర్సిటీలు ఈ భావజాల ప్రచార కేంద్రాలుగా మారాలని ప్రభుత్వం కోరుకుంటున్నది. రవిశంకర్ 'ధ్యాన ప్రచారానికి' కొద్ది రోజుల ముందు, నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం నాడు "ఇండియా:మదర్ ఆఫ్ డెమోక్రసీ"పై సెమినార్లు, ఉపన్యాసాలు నిర్వహించాలనే ప్రభుత్వ ఆదేశాలను యుజిసి విద్యా సంస్థలకు పంపింది. ముఖ్యమైన "జాతీయంగా ప్రత్యేకతలున్న సందర్భాల్లో" గతంలో ఎన్నడూ ఇలాంటి మార్గదర్శకాలను జారీ చేసిన సందర్భం ఎవరికీ గుర్తు లేదు. యూనివర్శిటీలను స్వతంత్ర ఆలోచనలున్న సంస్థలుగా పరిగణిం చేవారు. విద్యార్థుల్ని "జాతీయవాదులు"గా మార్చడం వాటి బాధ్యతగా ఉండేది కాదు. కానీ పరిస్థితులు మారాయి. ధ్యానానికి సంబంధించిన లేఖ లాంటిదే, ఇక్కడ కూడా ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హిస్టారికల్ రిసెర్చ్ (ఐసిహెచ్ఆర్) తయారు చేసిన ఒక నోట్‌ను యుజిసి పంపింది. ఆ నోట్ లోని ఆదేశాలకు అనుగుణంగానే విషయంపై చర్చ నిర్వహించాల్సి వచ్చింది. భారతదేశం, ప్రపంచంలోనే అతి పురాతనమైన ప్రజాస్వామ్య దేశం, దాని ప్రజాస్వామిక సాంప్రదాయాలను కాప్ పంచాయతీల్లోనే చూడవచ్చని ఆ నోట్ చెపుతుంది.

## బిజెపి నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిక



రాజాపేట, సెప్టెంబర్ 04(తీన్మార్ న్యూస్): మండలంలోని జాల గ్రామం నుండి సోమవారం బిజెపి కార్యకర్తలు దొబ్బల కరుణాకర్, దొబ్బల గణేష్, దొబ్బల పెంటయ్య, దొబ్బల యాదమ్మ, దొబ్బల సాయి, దొబ్బల కిష్టయ్య, బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని ప్రభుత్వ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఠాగూర్ ప్రమోద్ సింగ్, కొత్త జాల గ్రామ అధ్యక్షుడు, చెప్పాల మహిపాల్, ఠాగూర్ భగత్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

### ఆపదలో ఆపన్న హస్తంగా

# ఎమ్మెల్యే చిరుమర్తి

- పాముకాటు కి గురైన జర్నలిస్ట్ ను ఆదుకున్న ఎమ్మెల్యే
- తక్షణ ఆర్థిక సహాయంతో పాటు పూర్తి బాగోగులు బాధ్యత
- ధన్యవాదాలు తెలిపిన జర్నలిస్ట్ కొండ మల్లేశం గౌడ్ మరియు కుటుంబ సభ్యులు
- నేనున్న అంటూ ముందుకు వచ్చినందుకు ధన్యవాదములు
- ప్రెస్ క్లబ్ - రామన్నపేట టీమ్ హర్షం వ్యక్తం
- అధ్యక్షులు లవణం ఉపేందర్, ప్రధాన కార్యదర్శి బత్తుల గణేష్













భువనగిరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 04(తీన్మార్ న్యూస్): ఆపదలో...... ఆపన్న హస్తంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కేరాఫ్ గా మారారు. రామన్నపేట మండలంలో ఒక జర్నలిస్ట్ తన వ్యవసాయ బావి వద్ద పనులు చేసే క్రమంలో పాముకాటు కి గురవ్వడంతో వెంటనే రామన్నపేట ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నేనున్న అంటూ ముందుకు వచ్చి తక్షణ సహాయం కింద రూ.25000/- అందజేసి, మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కామినేని ఆస్పత్రికి తరలించి, తన సొంత ఖర్చులతో వైద్యం చేయించి, పూర్తి బాగోగులు చూసుకున్న ఎమ్మెల్యే కి ప్రమాదానికి గురైన కొండ మల్లేశం గౌడ్, వారి కుటుంబ సభ్యుల ధన్యవాదాలు తెలియజేశారు.

**జర్నలిస్ట్ ల హర్షం వ్యక్తం**

ప్రమాదానికి గురైన జర్నలిస్ట్ పట్ల ఎటువంటి ఆలోచనలు లేకుండా ఆర్థికంగా ఆదుకుని మెరుగైన వైద్యం అందించినందుకు ప్రెస్ క్లబ్ రామన్నపేట టీమ్ హర్షం వ్యక్తం చేశారు. అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లవణం ఉపేందర్, ప్రధాన కార్యదర్శి బత్తుల గణేష్ లు మాట్లాడుతూ ఆపదలో నేనున్న అంటూ ముందుకు వచ్చి ఒక జర్నలిస్ట్ ప్రమాదానికి గురైతే వెంటనే స్పందించి, తక్షణ సహాయం కింద ఆర్థికంగా ఆదుకుని, మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించడం, అక్కడకి వెళ్లినాక బాగోగులు చూసుకుని, క్షేమంగా ఇంటికి చేరుకునే వరకు తన వంతు సహకారం అందించడం మరువలేని విషయం అని, ఇలానే ఏ మీడియా జర్నలిస్ట్ కి అపద వచ్చిన తన వంతుగా సహకరిస్తూ ఉండాలని ప్రెస్ క్లబ్ రామన్నపేట తరుపున అధ్యక్ష, కార్యదర్శి ఎమ్మెల్యే కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



బత్తుల గణేష్



లవణం ఉపేందర్

## వ్యవసాయ ఆధారిత పరిశ్రమలదే భవిష్యత్

**- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**





పెబ్బేరు, సెప్టెంబర్ 04(తీన్మార్ న్యూస్): రైతుకు గిట్టుబాటు ధర లభించేందుకు ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నది తెలంగాణ వ్యాప్తంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు పది వేల ఎకరాలను కేటాయించింది
రైతుబంధు, రైతుభీమా, రుణమాఫీ, ఉచిత కరంటు, సాగునీళ్లు అందించి వంద శాతం పంటల కొనుగోళ్లు చేసి రైతుకు అండగా నిలుస్తున్నది
దేశ చరిత్రలో రెండు సార్లు రుణమాఫీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ సకాలంలో రైతులకు ఇబ్బంది కలగకుండా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచుతున్నది సాంప్రదాయ వ్యవసాయం, సాంప్రదాయ పంటల నుండి రైతులను బయటకు తీసుకువచ్చేందుకు పంటల మార్పిడి వైపు నడిపిస్తున్నది
తెలంగాణ ప్రభుత్వ ప్రోత్సాహం మూలంగా ఆయిల్ పామ్ సాగులో దేశంలో తెలంగాణ ద్వితీయ స్థానంలో నిలిచింది. మరో ఏడాదిలో ప్రథమస్థానంలో నిలవనున్నది. ప్రభుత్వ చర్యల మూలంగా తెలంగాణ రైతు ఇప్పుడిప్పుడే నిలదొక్కుకుంటున్నారు. భవిష్యత్ లో తెలంగాణ రైతు దేశానికి ఆదర్శంగా నిలవబోతున్నారు.
పెబ్బేరు మండలకేంద్రంలో శ్రీ సాయి రైస్ ఇండస్ట్రీని ప్రారంభించిన అనంతరం పెబ్బేరు చెలిమిల్ల 5వ వార్డు నుండి బీజేపీని వీడి మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్, కౌన్సిలర్ గోపిబాబు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ లో చేరిన వంద మంది కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, కార్యక్రమంలో పెబ్బేరు జడ్పిటిసి పద్మా వెంకటేష్, వనపర్తి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, పెబ్బేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గౌని బుచ్చరెడ్డి, వైస్ చైర్మన్ కర్రెస్వామి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వనం రాములు, మేకల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మాల్ లో ఘనంగా జరిగిన బోనాల వేడుకలు



యాచారం, సెప్టెంబర్ 04(తీన్మార్ న్యూస్): యాచారం మండలంలోని మాల్ లో బోనాల పండుగను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలను నెత్తిన ఎత్తుకొని గ్రామంలోని ప్రధానవీధుల గుండా డప్పువాయిద్యాల మధ్య ఊరేగించారు. గ్రామదేవతలకు బోనాలు, నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ




రాజాపేట, సెప్టెంబర్ 04(తీన్మార్ న్యూస్): మండలంలోని జాల గ్రామానికి చెందిన ఠాకూర్ మహేశ్వర్, కాకర్ల స్రవంతి, కొల్లూరి పద్మ, ఠాగూర్ విజయ భాయ్, నలుగురు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన చెక్కులను గ్రామ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు స్థానిక ఎస్సై సుధాకర్ రెడ్డి, ఆర్ఐ సలీం, కొన్యాల మల్లారెడ్డి, కొన్నియాల పరమేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి ఉత్తమ ప్రధానోపాధ్యాయుడు అవార్డు



పాలేరు, సెప్టెంబర్ 04(తీన్మార్ న్యూస్): కూసుమంచి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రేల విక్రమ్ రెడ్డికి ఉత్తమ ప్రధానోపాధ్యాయుడు అవార్డు లభించింది. విద్యా శాఖ అధికారులు సోమవారం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల జాబితాను ప్రకటించారు. కార్పొరేట్ కు దీటుగా కొనసాగుతున్న కూసుమంచి ఉన్నత పాఠశాలకు అవార్డు లభించింది. పాఠశాలలో మౌలిక వసతులు, అభివృద్ధి పనులు, వసతుల వినియోగంలో ముందంజలో ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల కోసం ఉపాధ్యాయులే తిరిగి బడిలో చేర్పిస్తుంటే ఇక్కడ మాత్రం అన్ని క్లాసుల్లో పరిమితికి మించి సీట్లు భర్తీ అయ్యాయి. ఈ ఏడాది 450 కొత్త అడ్మిషన్లు జరిగాయి. డిజిటల్ బోధన కార్పొరేట్ పాఠశాలలకే పరిమితం అయితే వాటిలో చదవాలంటే సంవత్సరానికి లక్షల రూపాయలు చెల్లించాల్సిందే, కానీ కూసుమంచి ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం అందించిన ఐఎఫ్పీ ద్వారా బోధన సాగిస్తున్నారు. నిత్యం నూతన ఒరవడిని ప్రవేశపెట్టే ప్రధా నోపాధ్యాయుడు, అధునాతన పద్ధతుల్లో బోధించే ఉపాధ్యాయులు ఇలా అందరి అంకితభావంతో పాఠశాల నడుస్తోంది. లైవ్ ఇంటరాక్షన్, జూమ్‌లో బోధన, అన్ని సబ్జెక్టుల సిలబస్ డౌన్‌లోడ్, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్, నోట్స్, సైన్స్ లేబొరేటరీ వినియోగం, సైన్స్ వీడియోల పరిశీలన, సోషల్ మ్యాప్స్ ముఖ్య పట్టణాల గుర్తింపు, క్విజ్ పోటీల నిర్వహణ, సోషల్ పజిల్స్ ఇలా ఎన్నో కార్యాక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఏడాది పాఠశాల విద్యార్థులు ట్రిపుల్ ఐటీ, సీవోఈ కాలేజీలకు ఎంపికవుతున్నారు. గత ఏడాది పదో తరగతి విద్యార్థులు పది జీపీఏలు ఇద్దరు సాధించారు. ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చాటారు. ప్రజాప్రతినిధులు, ఎస్ఎంసీ సభ్యులు, విద్యార్థుల భాగస్వామ్యంతో పాఠశాల కొనసాగుతోంది. ఈ సందర్భంగా హెచ్ఎం రేలా విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ సమష్టి కృషితోనే అవార్డు లభించిందన్నారు. అవార్డు రావడం పట్ల ఎస్ఎంసీ చైర్ పర్సన్ ఎస్కే మైమునా, మండల విద్యాశాఖ అధికారి బివి రామాచారి, సర్పంచ్ చెన్నా మోహన్, ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ హర్షం వ్యక్తం చేశారు.

## ప్రతి గ్రామానికి దళితబంధు ఇవ్వాలి

**- జాయింట్ కలెక్టర్ కు వినతి**



పాలేరు, సెప్టెంబర్ 04(తీన్మార్ న్యూస్): కూసుమంచి మండలంలో ఉన్న దిగువ, మధ్య తరగతికి చెందిన ప్రతి దళిత కుటుంబానికి దళిత బందు ఇవ్వాలని కోరుతూ కూసుమంచి మండల యువకులు సోమవారం ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు పథకాన్ని పాలేరు నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఉన్న అన్ని గ్రామలలో దళితులకు దళిత బంధు పథకాన్ని ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం ఇచ్చారు. వీరిలో సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యదర్శి అశోక్ ఉబ్బేపల్లి, టీడీపీ యువత, నాగరాజు, విజయ్, రాము ఉన్నారు.

# లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

**- ఇంచార్జ్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి**

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు మారుతి దేవి**

**- సీనియర్ సివిల్ జడ్జి, ఇంచార్జ్ కార్యదర్శి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కే.మురళి మోహన్**




భువనగిరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 04(తీన్మార్ న్యూస్): ఈనెల 9న రెండవ శనివారం నా నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల ఆవరణలలో ఉదయం 8.00 గం. ల నుండి సా 5.00 గం.ల వరకు సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జ్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మారుతీ దేవీ కోరారు. సోమవారం మొదటి అదనపు జిల్లా కోర్టు ఆవరణలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడదగు అన్ని క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, కుటుంబ తగాద కేసులు, అన్ని సివిల్ సంబంధిత అన్ని కేసులు, ట్రాఫిక్ చలనా కేసులు మరియు కోర్టుకు వరకు రాకుండ ఉన్న బ్యాంక్, టెలిఫోన్, చిట్ ఫండ్ ప్రి లిటిగేషన్ కేసులు పరిష్కరించబడతాయని ఆమె తెలిపారు. లోక్ అదాలత్ లో ద్వారా కక్షి దారులకు సత్వర న్యాయం లభించడమే కాకుండా, సమయం వృదా కాకుండా ఉంటుందని ఆమె అన్నారు. సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంచార్జ్ కార్యదర్శి కే. మురళీ మోహన్ మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించబడినట్లయితే సివిల్ కేసులలో చెల్లించిన కోర్టు రుసుము తిరిగి చెల్లించబడునని, అప్పీలు లేని తీర్పు, సమయము ఆదా అవుతుందని, సామరస్య పూర్వకంగా కేసుల పరిష్కారం తద్వార సమిష్టి వాదం నెలకొని కుటుంబ, ఆర్థిక ప్రగతికి తోడ్పడవచ్చునని ఆయన అన్నారు. జిల్లా వ్యాప్తంగా సివిల్ మరియు క్రిమినల్ కేసులు మొత్తంగా 6293, బిఎస్ఎన్ఎల్ కు సంబంధించి 412 కేసులు మొత్తంగా 6705 కేసులు పరిష్కారానికై గుర్తించడమైనదని, అన్ని కోర్టులకు ప్రత్యేకించి బెంచ్ లను ఏర్పాటు చేయటం జరిగిందని, ప్రీ సిట్టింగుల ద్వారా ఆయా కోర్టుల పరిధిలలో పరిష్కార చర్యలు, కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారని, పోలీసు యంత్రాంగం మరియు న్యాయవాదులు ఈ జాతీయ లోక్ ఆదాలత్ లకు సహకరిస్తున్నారని ఆయన అన్నారు. ఎప్పటికప్పుడు జిల్లా వ్యాప్తంగా వీడియో కాన్ఫరెన్స్ సమావేశాలు నిర్వహిస్తూ పర్యవేక్షిస్తూ మరియు పారా లీగల్ వాలంటీర్లు, న్యాయ సహాయ న్యాయవాదులు గ్రామాలలో జాతీయ లోక్ అదాలత్ పై అవగాహన పరుస్తూ కరపత్రాలను కూడా పంపిణి చేయిస్తూ అధిక కేసుల పరిష్కారానికై అన్ని యంత్రాంగాల ద్వారా సహకారం తీసుకుంటూ కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేఖరుల కూడా లోక్ అదాలత్ పై కక్షి దారులకు అవగాహన కల్గించి, లోక్ అదాలత్ విజయవంతం కావడానికి సహకరించాలని ఆయన కోరారు.

# నిరుపయోగంగా చెత్త సేకరణ రిక్షాలు




ముదినేపల్లి:ఇంటింటికి తిరిగి చెత్తను సేకరించే రిక్షాలు నిరుపయోగంగా పడి ఉన్నాయి. మండలంలోని అనేక గ్రామాల్లో ఈ పరిస్థితి కనబడు తోంది. వడాలి, గురజ తదితర గ్రామాల్లో ఇంటింటికి తిరిగి చెత్తను సేకరించడానికి ప్రభుత్వం వేలాది రూపాయాలతో రిక్షాలను కొనుగోలు చేసి గ్రామాలకు అందించారు. అనేక గ్రామాల్లో ఈ రిక్షాలు నిరూప యోగంగా పక్కన పడేసి ఉన్నా అధికారులు మాత్రం చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. వీటిలో కొన్ని రిక్షాలు ఇప్పటికే తప్పుపట్టి శిథిలావస్థకు చేరాయి. ప్రభుత్వం ఎంతో ఖర్చుచేసి పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టినా కిందిస్థాయిలో మాత్రం ఆశించిన ఫలితాలు కనిపించడంలేదని ప్రజల నుంచి విమర్శ లు వస్తున్నాయి. గ్రామాల్లో చెత్త సేకరణ సక్రమంగా జరగడంలేదని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. పారిశుధ్యంపై అధికారులు దృష్టి పెట్టడం లేదని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. మరికొన్ని గ్రామాల్లో తమ గ్రామాలకు చెత్త సేకరణ రిక్షాలు అసలు రావడంలేదని గ్రామస్తులుచెబుతున్నారు. తాము ఇప్పటివరకు చెత్త రిక్షాలను చూడలే దని పలు కాలనీలకు చెందిన కాలనీ వాసులు చెబుతున్నారు. కొన్ని పంచాయతీలకు రిక్షాల నిర్వహణ, కార్మికుల జీతాలు చెల్లింపు వంటివి భారంగామారడంతో వీటిని మూలనపడేశారనే ఆరోపణలు వినిపిస్తున్నా యి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పారిశుధ్యంపై దృష్టి పెట్టి నిరూపయోగంగా పడి ఉన్న రిక్షాలతో చెత్త సేకరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# అనారోగ్యానికి గురైన కందుకూరి రాములమ్మను ఆసుపత్రిలో పరామర్శ





**- రూ. 10,000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేత**

**- మాజీ సర్పంచ్ రాజునాయక్**

యాచారం, సెప్టెంబర్ 04(తీన్మార్ న్యూస్): యాచారం మండలం, నందివనపర్తి గ్రామానికి చెందిన కందుకూరి రాములమ్మ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చేరారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ వర్త్యావత్ రాజునాయక్, ఉపసర్పంచ్ మూడెడ్ల గోవర్ధన్ రెడ్డి ఆసుపత్రిలో రాములమ్మని పరామర్శించి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా చూడాలని కోరారు. అనంతరం వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 10,000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ అధైర్య పడవద్దని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ యొక్క కార్యక్రమంలో కందికంటి రాందాస్, మూలి ఎలీషా, యంజాల చంద్రకాంత్, యంజాల వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# క్షయ ను అంతం చేద్దాం

**- టిబి సూపర్ వైజర్ జయప్రకాష్**





రాజోలి, సెప్టెంబర్ 04(తీన్మార్ న్యూస్): మండల పరిధిలోని పచ్చర్ల గ్రామం లో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఇంటింటికీ తిరిగి టిబి సర్వేలు చేశారు. ఈసందర్భంగా రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి సూపర్ వైజర్ జయప్రకాష్ మాట్లాడుతూ గత రెండు వారాలుగా దగ్గు ఆయాసం జ్వరము తలనొప్పి బరువు తగ్గడం, ఆకలి మందగించటం, దగ్గినప్పుడు గళ్ళ పడటం తదితర లక్షణాలు ఉన్న వారు వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలని ఆయన అన్నారు. తమ సిబ్బంది ప్రతి ఇంటికి వచ్చి క్షయ లక్షణాలు ఉన్న వారిని గుర్తించడానికి ఇంటింటికీ తిరిగి టిబి సర్వేలు చేస్తున్నారని, లక్షణాలు ఉన్న వారు తమ సిబ్బంది కి చెప్పాలని ఆయన అన్నారు. తమ పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఆయన మాట్లాడుతూ తెలిపారు. ఆశా వర్కర్లు దగ్గర గళ్ళ డబ్బ తీసుకొని అందులో దగ్గు వచ్చినప్పుడు అందులో గళ్ళ పట్టుకొని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇచ్చి తమ పేర్లు నమోదు చేయించుకోవాలని ఆయన అన్నారు. గళ్ళ డబ్బాలు ప్రతి రోజూ జిల్లా కేంద్రం నకు తరలించి అక్కడ టిబి పరీక్షలు లాబ్ టెక్నీషియన్ చేస్తారని వాటిలో పాజిటివ్ రిపోర్ట్ వస్తె వారికి 6నెలల వరకు టిబి మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. టిబి వచ్చినంత మాత్రాన భయపడవలసిన అవసరం లేదని అన్నారు. మందులు వాడితే సరిపోతుంది అని చెప్పారు. మందులతో పాటు పౌష్ఠిక ఆహారం తీసుకోవాలని అప్పుడే వారు త్వరగా కోలుకొని ఆరోగ్యంగా క్షేమంగా ఉంటారని ఆయన అన్నారు. ప్రతి నెల 500 రూపాయలు చొప్పున 6నెలల వరకు 3వేలు రూపాయలు వారి ఖాతా లో వేయడం జరుగుతుందని ఆయన అన్నారు.అందుకుగాను టిబి రోగి యొక్క వివరాలు ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్లు ఇవాలని ఆయన మాట్లాడుతూ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టంట్ రంజిత్ కుమార్, ఆశా వర్కర్లు మల్లీశ్వరి, కమ్రున్, మహబూబ్, తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద అంబర్ పేట్ లో ఘనంగా నాభిశిల (బొడ్రాయి) పునఃప్రతిష్ట పూజ కార్యక్రమం

**-పాల్గొన్న టిపిసిసి వైస్ ప్రెసిడెంట్,మాజీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 04(తీన్మార్ న్యూస్): పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ, పెద్ద అంబర్ పేట్ గ్రామం నాభిశిల (బొడ్రాయి) పునఃప్రతిష్ట పూజ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ ఇంచార్జి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బొడ్రాయి నిర్వచనం అని ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని అన్నారు. దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఈసి శేఖర్ గౌడ్, పార్టీ ప్రెసిడెంట్ కొత్తపల్లి జైపాల్ రెడ్డి, ఎస్సి సెల్ ప్రెసిడెంట్ పంది పెంటయ్య, కౌన్సిలర్ లు చల్లూరి మురళీధర్ రెడ్డి, పసుల రాజేందర్, పండుగుల జయశ్రీ రాజు, విజయందర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు శంకర్ గౌడ్, సబితా శ్రీనివాస్ గౌడ్, కిసాన్ సెల్ వెంకట్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నరేష్, సంజీవ దేసారం మధు గిరి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ద్వితీయ మహా సభలు ఏర్పాటు చేసి సిద్ధం కావాలి




భువనగిరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 04(తీన్మార్ న్యూస్): జర్నలిస్ట్ యూనియన్ ద్వితీయ మహా సభలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద్ రావు ఆదేశాల మేరకు ఈనెల 9న ఆలేరులో జరిగే జిల్లా ద్వితీయ మహాసభను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సభకి జర్నలిస్టు మిత్రులు పెద్ద ఎత్తున ఈ నెల 9 తారీకు శనివారం రోజున 12 గంటలకు వైఎస్ఎన్ ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా కోర్టు పక్కన జరుగును హాజరు కాగలరు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు, ఐఎఫ్డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి, ప్రధాన కార్యదర్శి వివిధ జిల్లాల అధ్యక్షులు, ఆలేరు ఎమ్మెల్యే భువనగిరి ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతిపక్ష నాయకులు తదితరులు పాల్గొంటున్నారు. కావున జర్నలిస్టు మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ కోరారు.

# పట్నం పెద్దచెరువుకు మహర్దశ

**- పర్యాటక ప్రదేశం దిశగా అడుగులు**


**- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 04(తీన్మార్ న్యూస్): రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, ఇబ్రహీంపట్నం పెద్దచెరువును పర్యాటక ప్రదేశంగా మార్చేందుకు ముఖ్యమంత్రి కెసీఆర్ మంత్రి కేటీఆర్ 18.90కోట్లు మంజూరు చేయగా సోమవారం రోజు నీటి పారుదల శాఖ, హెచ్ఎండీఏ అధికారులతో కలిసి ఇబ్రహీంపట్నం అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సందర్శించి, దిశానిర్దేశం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు ఎస్ఇ హైదర్ ఖాన్, ఈఈ బన్సీలాల్, డిప్యూటీఈఈ ఉషా రాణి, ఏఈ రాజ్యలక్ష్మి, ఈఈ హెచ్ఎండీఏ పద్మ, మున్సిపల్ కమిషనర్ రవీందర్ సాగర్, డిప్యూటీఈఈ యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ లో చేరికలు





ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 04(తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ లో భారీగా చేరికల పర్వం కొనసాగుతోంది. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులవుతున్న కాంగ్రెస్, బీజేపీ, టిడిపి పార్టీలకు చెందిన యువత కేసీఆర్ నాయకత్వం వైపు మొగ్గు చూపుతున్నారు. ఇబ్రహీంపట్నం మండల నాగన్ పల్లి గ్రామ వార్డు సభ్యులు, టీఎన్ఎస్ఎఫ్ మాజీ మండల కార్యదర్శి ఎదుల లింగుస్వామి, వార్డు సభ్యులు పెద్దగారి సునీత శ్రీరామ్ తో పాటు జన బీరప్ప, సతీష్,కాంగ్రెస్ టిడిపికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు భారత రాష్ట్ర సమితి పార్టీలో పార్టీ జిల్లా అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి సమక్షంలో చేరారు. ఈ యొక్క కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎంపీపీ పి కృపేష్, మండల అధ్యక్షుడు చిలుకల బుగ్గ రాముకు, నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు నిట్టు జగదీశ్వర్, మండల నాయకులు, చేతుకురి రవీందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు జంగయ్య, అంజయ్య, భర్తల సుభాష్, పెట్టయ్య, రాకేష్, మలేష్, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం



తుర్కపల్లి, సెప్టెంబర్ 04(తీన్మార్ న్యూస్): మండలంలోని నాగాయపల్లి గ్రామంలో పిఏసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో మెడిసిటీ హాస్పిటల్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.


ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు మరియు కంటి పరీక్షలతో పాటు చెవి, ముక్కు, గొంతు,వరిబీజము, బీజకుట్టు, గడ్డలు, కనతులు, థైరాయిడ్ గడ్డలు, గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు చూసి మందులు ఉచితంగా పంపిణీ చేశారు.

వైద్య శిబిరంలో 115 మందికి షుగర్, బీపీ, టెస్టులు చేశారు. ఆపరేషన్ అవసరము ఉన్న వాళ్ళ 35 మందిని రిఫర్ చేశారు. వీరిని మెడిసిటీ హాస్పిటల్ కు తరలించి ఉచిత ఆపరేషన్లు చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ దారావత్ నిర్మల, మండల కో ఆప్షన్ సభ్యుడు మొహమ్మద్, రహమత్ షరీఫ్, గ్రామ సెక్రెటరీ, వార్డు మెంబర్ లు, డాక్టర్లు హరి, మనీష్, ప్రియాంక, మంజుల, మార్కెటింగ్ ఇంచార్జి కుమార స్వామి, చేరాలు, ప్రజలు, పాల్గొన్నారు.

# పరిధి దాటి తనిఖీలు! రెండో డివిజన్ ఉద్యోగుల తీరుపై విమర్శలు!


అమరావతి:ఉమ్మడి గుంటూరులో సుమారు 15వేల మందికి పైగా వ్యాపారులను అయోమయానికి గురిచేసేలా రాష్ట్ర వస్తు-సేవల పన్నుల యంత్రాంగం (జీఎస్టీ) అడ్డదిడ్డంగా వ్యవహరిస్తోంది. ఇష్టానుసారం షాపుల తనిఖీలకు వెళ్తున్నారు. తన పరిధి కాకపోయినా ఇతర సర్కిళ్లలో పనిచేసే అధికారులు తనిఖీల పేరుతో వ్యాపార సంస్థల గుమ్మం తొక్కడంపై వ్యాపారవర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. గతంలో విజయవాడలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో తనిఖీల పేరిట యంత్రాంగం హడావుడి చేస్తోందని మొరపెట్టుకున్నా మార్పు లేకుండా పోయిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మూడు రోజుల క్రితం గుంటూరు వాసవీ కాంప్లెక్స్‌లో దుస్తుల దుకాణాల్లోకి బాపట్ల సర్కిల్ అధికారులు వచ్చి తనిఖీలు చేయడంపై విమర్శలు వచ్చాయి. ఆ తనిఖీలకు వ్యాపారులు అభ్యంతరం తెలిపారు. ఇది కమిషనర్ కార్యాలయం దృష్టికి వెళ్లిందని సమాచారం. ప్రస్తుతం ఈ వ్యవహారంపై ఆరా తీయనుందని తెలుసుకుని బాధ్యులైన సర్కిల్, డివిజన్ ఉన్నతాధికారులు ఏం సమాధానం చెప్పాలని మల్లగుల్లాలు పడుతున్నారు. కొత్త జిల్లాల ఏర్పాటుతో వాణిజ్య పన్నుల శాఖలోనూ సర్కిళ్ల పునర్విభజన జరిగింది. ఇప్పటికీ ఆర్సీల బదలాయింపు ప్రక్రియ పూర్తి చేయకుండా దాన్ని అడ్డుపెట్టుకుని తనిఖీలకు వెళుతున్నారని అధికార వర్గాలు అంటున్నాయి. సర్కిళ్ల పునర్విభజనపై గతేడాది జులైలో ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఆ ఉత్తర్వుల ప్రకారం మంగళగిరి రోడ్‌లో ఉన్న వాసవీ కాంప్లెక్సు పెదకాకాని సర్కిల్ పరిధిలోకి వెళ్లింది. ఇది గుంటూరు-1 డివిజన్ పరిధిలోకి వస్తుంది. ఆ మార్కెట్లో వ్యాపార సంస్థల తనిఖీలకు గుంటూరు-1 డివిజన్ జాయింట్ కమిషనర్ అనుమతి(ఆథరైజేషన్)తో ఆ డివిజన్‌లోని అధికారులు మాత్రమే తనిఖీలు చేపట్టాలి. ఇందుకు విరుద్ధంగా గుంటూరు-2 డివిజన్ (వాడుకలో నరసరావుపేట డివిజన్) పరిధిలోకి వచ్చే బాపట్ల డీసీటీఓ, నిఘా అధికారులు మూడు రోజుల క్రితం వాసవీ కాంప్లెక్సుకు వెళ్లడంపై శాఖలో దుమారం రేగుతోంది.



## ఆంగ్లంపై పట్టు సాధించేలా..

# వినూత్న పద్ధతిలో విద్యా బోధన

దస్తురాబాద్ : మండలంలోని బుట్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు వినూత్న పద్ధతిలో విద్యాబోధన చేస్తున్నారు. ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా విద్యార్థులను తీర్చిది ద్దుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. విద్యార్థులంద రూ ఆంగ్లంలో మాట్లాడేలా స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులను ప్రధాన ఉపాధ్యాయుడు బ్రహ్మచారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. పాఠశాలలో మొత్తం 140 మంది విద్యార్థులు చదవుకుంటున్నారు. 3 నుంచి 7 తరగతి వరకు దాదాపు 110 మంది విద్యార్థులు ఉన్నారు. వీరికి గత ఏడాది అక్టోబర్‌లో విద్యార్థులకు ప్రత్యేక విద్యా బోధనను ప్రారంభించారు. దాదాపు 45 రోజుల నుంచి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తు న్నారు. మరో 35 రోజులు ఈ ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని హెచ్‌ఎం తెలిపారు. ఈ గ్రామం నుంచి ప్రైవేట్ స్కూళ్లకు వెళ్తున్న దాదాపు 12 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరారు. కార్పోరేట్ స్థాయికి దీటుగా ప్రభుత్వ పాఠశాల లో ప్రతి రోజు స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులు ఉపాధ్యాయులు నిర్వహిస్తున్నారు. రోజూ సాయంత్రం ప్రాక్టీస్ చేయిస్తూ విద్యార్థులు ఇంగ్లిష్‌లో మాట్లాడేలా తర్ఫీదు ఇస్తున్నారు. పాఠశాలలో స్కూల్ బులెటిన్ బోర్డు ఏర్పాటు చేశారు. వాటిలో జనరల్ నాలెడ్జ్, సూక్తులు, త్రిభాష పదాలు,పద విస్తరణ, తెలుగు కోసం వేమన, సుమతి, శతకాల్లోని నీతి పద్యాలను బోర్డుపై రాస్తూ పిల్లలతో ప్రాక్టీస్ చేయిస్తున్నారు. దీంతో విద్యార్థులు ఇంగ్లిష్ చక్క గా మాట్లాడుతున్నారు. విద్యార్థులకు సాయంకాలం సమయంలో మానసిక స్థిరత్వం, ఏకాగ్రత పెంపొందించేందుకు ధ్యానం,యోగా తరగతులు నిర్వహిస్తున్నారు. చెన్నూర్ గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ యెన్నమనేని ప్రవీణ్ రావు–సంగీత దంపతుల సహకారంతో విద్యార్థులకు నిత్యం పండ్లు పంపిణీ చేస్తున్నారు. పాఠశాలలో




మాకు ప్రత్యేకంగా స్పోకెన్ ఇంగ్లిష్ క్లాసులు నిర్వహిస్తున్నారు. ఇవి ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. స్పెషల్ క్లాస్‌లో చెప్పివని నిత్యం మళ్లీ ప్రాక్టీస్ చేస్తున్నాం. మా తోటి మిత్రులతోని ఇంగ్లిష్‌లోనే మాట్లాడుకుంటున్నం. ఇంగ్లిష్‌తో పాటు జనరల్ నాలెడ్జ్,త్రి భాష పదాలు, పద విస్తరణ, తెలుగు పద్యాలను మాతో కంఠస్తం చేయిస్తున్నారు. ఉపాధ్యాయుల ప్రత్యేక ప్రణాళితో మేం సులభంగా ఇంగ్లిష్ నేర్చుకుంటున్నాం. పాఠశాల అభివృద్ధికి సర్పంచ్,ఎస్ఎంసీ సభ్యులు, గ్రామపెద్దలు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సహకారం అందిస్తున్నారు. కార్పోరేట్ స్థాయిలో విద్యార్థులు ఇంగ్లిష్‌లో పట్టు సాధించేలా ఆలోచనలో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం. అందరి సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తు న్నాం. స్పోకెన్ ఇంగ్లిష్‌తో పాటు జనరల్ నాలెడ్జ్, భాష పదాలు,పద విస్తరణ,తెలుగు కోసం వేమన,సుమతి, శతకాలలోని నీతి పద్యాలను విద్యార్థులకు నేర్పిస్తున్నాం.

# గందరగోళంలో పత్తి రైతు



మంచిర్యాల : మొన్నటిదాకా ఊరించిన పత్తి ధరలు తీరా విక్రయ సమయంలో తగ్గుముఖం పడుతుండడం పత్తి రైతులను ఆందోళనకు గురి చేస్తోంది. గతేడాది భారీ ధర పలికిన పత్తి ఈ సంవత్సరం తగ్గడంతో అయోమయ పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే ప్రైవేటులో స్వల్పంగా ఎక్కువ లభిస్తుండడంతో ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పంటను అమ్ము కునేందుకు రైతులు ఇష్టపడడం లేదు. గత సంవత్సరం సీజన్ ముగిసే సమయానికి క్వింటాల్ పత్తి ధర రూ.10 వేలు పలికింది. ఈ ఏడాది ప్రారంభంలో అమాంతంగా పెరిగిన ధర ఒక్కసారిగా పడిపోయింది. వ్యాపారులు సిండికేట్‌గా మారడంతో ఈ పరిస్థితి నెలకొంది. సీజన్ ఆరంభంలో క్వింటాలుకు రూ.9 వేల వరకు పలుకగా ప్రస్తుతం రూ. 7500కు పడిపోవడం గమనార్హం. పత్తి సేకరించే సమయంలో పెరుగు తుందనుకున్న ధరలు తగ్గడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. జిల్లాలో ఈ ఏడాది 1.54 లక్షల ఎకరాల్లో పత్తి పంట సాగైంది. ఎకరాకు 10 నుంచి 12 లక్షల క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని అం చనా వేశారు. అయితే ఎడతెరిపి లేని భారీ వర్షాల కారణంగా పంట నీట మునగడంతో దిగుబడి తగ్గిపోయింది. ఎకరానికి 6 నుంచి 8 క్వింటాళ్ల లోపే దిగుబడి వస్తుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. పంట దిగుబడి తగ్గడంతో ఈ సంవత్సరం అధికంగా రేటు లభిస్తుందనుకున్న రైతులకు ఆశనిపాతమే ఎదురైంది. మార్కెట్‌కు కేవలం 9 లక్షల క్వింటాళ్ల వరకు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం మద్దతు ధర క్వింటాలుకు రూ.6380 ప్రకటించింది. ప్రైవేటు మార్కెట్‌లో క్వింటాలుపై రూ.7500 నుంచి రూ. 8 వేల వరకు మాత్రమే పలుకుతోంది. ఇతర జిల్లాల్లో అమ్ముకుంటే రూ.500 వరకు ఎక్కువగా లభిస్తుండడంతో రైతులు ఇతర ప్రాంతాల్లో పంటను అమ్ముకునేందుకు ఇష్టపడుతున్నారు. పత్తి సేకరించే సమయం వరకు బాగానే ధర పలికిన పత్తి ఒక్కసారిగా పడిపోవడంతో అమ్ముకోవాలా వద్దో అనే మీమాంసలో రైతులు ఉండిపోయారు. దీంతో సేకరించిన పత్తిని ఇండ్లలో నిలువ చేసుకున్నారు. ఆశించిన ధర ఎప్పుడు వస్తుందో అప్పటి వరకు విక్రయిం చకుండా ఉంచుకోవాలని రైతులు భావిస్తున్నారు. అయినా వ్యాపారుల నుంచి స్పందన లేకపోవడంతో ఎన్నాళ్లు ఇంటి వద్ద నిలువ చేసుకోవాలో అర్థం కాక ఆందోళన పడుతున్నారు. మరోవైపు పెరుగుతాయనుకున్న ధరలు రోజురోజుకు తగ్గుతుండడంతో నిరాశ, నిస్పృహలకు లోనవుతున్నారు. గతేడాది పత్తిని అమ్మిన తర్వాత ఒక్కసారిగా ధర పెరగడంతో ఈయేడు కూడా కలిసి వస్తుందేమోనన్న ఆశతో ఉన్నారు. ఈ కారణంగా మార్కెట్‌కు తరలించకుండా ఇంటి వద్ద నిలువ చేస్తు న్నారు. ప్రభుత్వ పరంగా సీసీఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో ఎలాగైనా తమ వద్దకే సిండికేట్‌గా మారి రైతుల నడ్డి విరుస్తున్నారు. జిల్లాలోని వివిధ మార్కెట్ యార్డుల పరిధిలోని జిన్నింగ్ మిల్లుల్లో ఇప్పటి వరకు కేవలం 90 వేల క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేశారు. గత ఏడాది ఇదే సమయానికి 2.5 లక్షల పైచిలుకు క్వింటాళ్ల కొనుగోళ్లు నమోదయ్యాయి. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు దాదాపు 70 శాతం పత్తి ఇంకా రైతుల వద్దనే నిలువ ఉంది.

# ఏ వంతెన చూసినా .. ఏమున్నది గర్వకారణం?

కొణిజర్ల, : అవి ఏళ్ల నాటి వంతెనలు, కల్వర్టులు. ఇప్పుడు పూర్తిగా శిథిలావస్థకు చేరాయి. ఘనత వహించిన ప్రభుత్వం, అధికారులు పట్టిం చుకోకపోవడంతో ప్రమాదాలకు నిలయాలయ్యాయి. వాటికి సంబంధించిన ఆర్‌అండ్‌బీ, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు కూడా శిథిలావస్థకు చేరిన కల్వర్టులు, వం తెనల మీదుగానే రాకపోకలు సాగిస్తున్నారు. కొత్తకాచారం నుంచి పాతకాచారం వెళ్లే దారి మధ్య వాగుపై నిర్మించిన లోలెవల్ వంతెన ధ్వంసమైంది. ఆ వంతెన కూలితే అంతే సంగతులు. రైతులు, ప్రజలు వాహనదారులు ఆ వంతెనపైనే రాకపోకలను సాగిస్తు న్నారు. సంబంధిత అదికారులకు ఎన్ని మార్లు మొరపెట్టుకున్నా పట్టించున్న వారే కరువయ్యారు. కొణిజర్ల నుంచి బస్వాపురం మీదుగా చింతకాని మండలం ప్రొద్దుటూరు వైపు వెళ్లే ప్రధాన రహదారి మధ్య రెడ్డిగూడెం సమీపంలో కాల్వపై నిర్మించిన కల్వర్టు రక్షణగోడ పూర్తిగా ధ్వంసం అయింది. ఏ క్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదా రులు భయపడు తున్నారు. పెద్దగోపతి దగ్గర కూడా ఆర్‌అండ్‌బీ రహదారి మధ్య రాపల్లే మేజర్ కాల్వపై



నిర్మించిన రక్షణగోడలు శిథిలావస్థకు చేరుకున్నాయి. కొండవనమాల సమీపంలో బీటీరోడ్డు మధ కల్వర్టుకు రంధ్రం పడి ఎప్పుడూ ప్రమాదం జరుగుతుందో కూడ తెలియని పరిస్థితి నెలకొంది. ఇటీవల ఓ లారీ ఆ రంధ్రం వద్ద కిందపడబోయి అదృష్టవశాత్తూ ప్రమాదం తప్పడంతో డ్రైవర్ ఊపిరిపీల్చుకున్నాడు. గుబ్బగుర్తి దాటిన తర్వాత వాగులపై నిర్మించిన కల్వర్టు రక్షణగోడలు ధ్వంసమయ్యాయి.

# నిధులను మళ్లిస్తున్న రాష్ట్ర సర్కార్

## -ఎమ్మెల్సీ టి. జీవన్‌రెడ్డి



జగిత్యాల : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేంద్ర ప్ర భుత్వం ద్వారా పీఎం ఆవాస్ యోజన కింద అందిస్తున్న నిధులను రాష్ట్ర ప్ర భుత్వం ముంపు బాధితులకు మళ్లిస్తోందని, దీంతో ప్రకృతి వైరీత్యాల కింద ఇళ్లు కోల్పోయిన వారికి ఇళ్ల నిర్మాణాలకు సాయం అందడం లేదని ఎమ్మెల్సీ టి. జీవన్‌రెడ్డి ఆరోపించారు. జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట్ గ్రా మంలోని నిరుపేద కుటుం బానికి చెందిన రౌరూపుల లక్ష్మణ్ కు చెందిన ఇల్లు షార్ట్ సర్క్యుట్‌తో దగ్ధమైంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి బా ధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 10 వేల ఆర్థికసాయం అందిం చారు. ఆర్‌డీవో మాధురితో మాట్లాడి తక్షణ సాయం కింద ఇంటి నిర్మాణం కో సం ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఎన్‌డీఏ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ప్రధాన మంత్రి ఆవాస యోజన పేరుతో ప్రకృతివైపరీత్యాల కింద ఇండ్లు కోల్పోయిన వారికి 100 శాతం సబ్సిడీతో ఇండ్లను నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం పీఎం ఆవాస్ యోజన కింద నిధులను మంజూరు చేస్తోం దన్నారు. వీటిని ముంపు ప్రాంతాల భాధితులకు మళ్లించడంతో నిజమైన ల బ్ధిదారులకు ఇండ్ల నిర్మాణం జరగడం లేదన్నారు. పెగడపల్లి మండలంలోని నం చర్లలో గాలి దుమారం లేచి 20 మంది ఇండ్లు, జగిత్యాల రూరల్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఇద్దరు ఎస్సీ వర్గానికి చెందిన వారు ఇండ్లు కోల్పోయారని, వారికి ఇప్పటికి నూతన ఇండ్ల మం జూరుకు నిధులు మంజూ రు కాలేదని తెలిపారు. కలెక్టర్ రవినాయక్‌తో మాట్లాడి తక్షణ ఇంటి నిర్మా ణం కోసం నిధులను మంజూరుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తెలిపా రు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జున్ను రాజేందర్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధర రమేష్‌బాబు, మాజీ సర్పంచ్ గంగాధర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆంధ్రా నుంచి అడ్డదారిలో ఇసుక రవాణా

బోనకల్, : ఇసుక నుంచి తైలంబు తీయవచ్చునన్న సుమతీ శతకారుడు చెప్పిన నానుడిని కొందరు వంట పట్టించుకున్నారు. నిబంధనల ప్రకారం పని చేస్తే వచ్చే ఆదాయం అంతంత మాత్రమేనని భావించారు. అడ్డదారిలో వెళితే రూ. కోట్లకు పడగలెత్తవచ్చునన్న ఆలోచనతో ఇసుక రవాణాపై కన్నేశారు. వారి ఆలోచనలకు ఆచరణ, కాలం కలిసి రావడంతో చేస్తున్న వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. బోనకల్ మండలానికి ఆరు కిలోమీటర్ల సరిహద్దులో ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి ఉంది. అక్కడ నుంచి నాలుగు కిలోమీటర్ల దూరంలో లింగాల మున్నేరు ప్రాంతంలో ఏపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చిన ఇసుక రీచ్ ఉంది. నిబందనల మేరకు ఏపీ వాసులకు మాత్రమే ఇసుకను వినియోగించాలి. కానీ అక్కడ లోడింగ్ చేయించుకున్న కొన్ని ఇసుక లారీలు ఆంధ్రా నుంచి బోనకల్ మీదుగా తెలంగాణలోకి వస్తున్నాయి. రాత్రి వేళల్లో 15 నుంచి 20 లారీలు ఇసుక లోడింగ్‌తో ఖమ్మం, వైరా వైపుకు వెళ్తున్నట్లు సమాచారం. లింగాల ఇసుక నాణ్యాతకు మారుపేరుగా నిలుస్తుందన్న బ్రాండ్ ఇమేజ్‌ను అక్రమార్కులు మార్కెట్‌లో ప్రచారం చేసి అధిక ధరకు విక్రయాలు చేస్తున్నటు సమాచారం. ఒక్కొక్క ఇసుక లోడ్ లారీకి లక్ష రూపాయల వరకు ఆదాయం వస్తోందని, ఇలా రోజువారీ 20 లారీల చొప్పున రవాణా సాగుతుండటంతో వారి ఆర్జన ఆదిరిపోతోంది. తెలంగాణలో ఇసుక ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండి కొట్టడంతో పాటు గృహ వినియోగదారులపై అధిక భారాన్ని మోపుతు



న్నారు. ఆంధ్రాలో లోడింగ్ పూర్తైన తరువాత లారీలు తెలంగాణ సరిహద్దులోకి ప్రవేశించేందుకు ముందుగానే అక్రమార్కులు రెక్కీ నిర్వహిస్తారు. ముందురోజు కార్లల్లో వారు ముందు వెళ్తారు. ఇసుక తరలిస్తున్న లారీ డ్రైవర్లకు ఎప్పటికపుడు సంకేతాలు అందజేస్తారు. ఎటువంటి ఇబ్బంది లేదని నిర్దేశించిన మార్గంలో వెళ్లాలని సూచిస్తారు. వారి ఆదేశాల మేరకు లారీ డ్రైవర్లు అతి వేగంతో గమ్యస్థానాలకు ఇసుకను చేరవేరుస్తారు. లారీల ద్వారా సామర్థ్యానికి మించి ఇసుకను అదిక లోడ్ చేసుకొని బోనకల్ వైపునకు లారీలు వస్తుండటంతో రోడ్లు దెబ్బతిన్నాయి. పెద్ద పెద్ద గుంతలు పడుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయి తే సరిహద్దు మార్గంలో పకడ్బందీగా నిరంతరం తనిఖీలు చేస్తే అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట పడే అవకాశం ఉంటుంది.


# గురుకుల పాఠశాలలు ఆదర్శంగా నిలవాలి



గద్వాల : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు అదర్శంగా నిలవాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ ఆధ్వర్యంలో గద్వాల జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సెప్టెంబరు ఐదు నుంచి వారం రోజుల పాటు స్వచ్ఛ గురుకుల వారోత్సవాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ వారోత్సవాలలో ఉత్తమ పనితీరు కనబరిచిన పాఠశాల, కళాశాలలకు కలెక్టర్ వల్లూరు క్రాంతి బహుమతులు అందించారు. ఇందులో మొదటి బహుమతిని సాధించిన గట్టు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కు రూ.20 వేలు, అలంపూర్ పాఠశాలకు రూ.15 వేలు, మానవపాడు పాఠశాలకు రూ.10 వేల చెక్కును ప్రోత్సాహకంగా అందించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ప్రాంతీయ సమన్వయ అధికారి ఫ్లోరెన్స్‌రాణి, జిల్లా సమస్యయ అధికారి రఘు, వాణి, సురేఖ, ఖాజా, ఆయా సంక్షేమ కళాశాల ప్రధానాచార్యులు ఉన్నారు. జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయ సముదాయంలోని ఈవీఎం గోదాంను కలెక్టర్ వల్లూరు క్రాంతి తనిఖీ చేశారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశం మేరకు ప్రతీ మూడు నెలలకోసారి తనిఖీ చేయాల్సి ఉంటుంది. అందులో భాగంగా శుక్రవారం తహసీల్దార్, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో కలిసి గోదాంలోని స్ట్రాంగ్ రూమ్ తాళాన్ని రెవెన్యూ సిబ్బందితో తీయించి పరిశీలించారు. భద్రతలో అశ్రద్ధ తగదని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో గద్వాల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ వరలక్ష్మి, ఆర్ఐ వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. మంచిగా చదువుకొని, ఉన్నత సా?నానికి ఎదగాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. రామానుజన్ జయంతిని పురస్కరించుకొని ఈనెల 27న రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన గణితం టాలెంట్ టెస్ట్‌లో జోగులాంబ గద్వాల జిల్లా బీచుపల్లిలోని తెలంగాణ గురుకుల విద్యాలయానికి చెందిన గౌతమ్ యాదవ్ రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థి గౌతమ్‌ను, ఉపాధ్యాయుడు రమేశ్‌గౌడ్‌ను కలెక్టర్ అభినందించారు. అలాగే రాష్ట్ర స్థాయిలో నాల్గవ స్థానం సాధించిన ఉలేందర్, ప్రధానోపాధ్యాయుడు అగస్టిన్‌కు కూడా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో గణిత ఫోరం గద్వాల శాఖ అధ్యక్షుడు జహూరుద్దీన్, ప్రధాన కార్యదర్శి కృష్ణ, విష్ణు పాల్గొన్నారు.

# మూలన పడ్డ కంప్యూటర్లు - సాంకేతిక విద్యకు దూరమైన విద్యార్థులు

అయిజ, : ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు సాంకేతిక విద్య దూరమైంది. గతంలో పాఠశాలలకు ఇచ్చిన కంప్యూటర్లు, ఇతర పరికరాలు వృథాగా మారాయి. వాటి మరమ్మతులకు నిధులు లేకపోవటంతో నిరుపయోగంగా పడేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం 2005, 2006 సంవత్సరాల్లో కంప్యూటర్ విద్యావిధానాన్ని ప్రవేశ పెట్టింది. ఎంపిక చేసిన పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియంతో పాటు, కంప్యూటర్ విద్య ప్రారంభానికి చర్యలు తీసుకుంది. అందులో భాగంగా అధికారులు జిల్లాలోని 124 ఉన్నత పాఠశాల ల్లో 48 బడులను ఎంపిక చేశారు. ఆయా పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్‌లను ఏర్పాటు చేశారు. కంప్యూటర్ విద్యాబోధనకు ప్రైవేట్ ఏజెన్సీలతో ప్రభుత్వం రెండు విడతలుగా ఒప్పందం కుదుర్చుకున్నది. ఏజన్సీ నిర్వాహకులు పాఠశాలలకు కంప్యూటర్లు అందించడంతో పాటు, విద్యుత్ సరఫరాకు ఇబ్బంది కలగకుండా జనరేటర్లు కూడా ఏర్పాటు చేసి, నెట్ కనెక్షన్ కల్పించారు. కంప్యూటర్ విద్యను బోధించేందుకు శిక్షకుల ను నియమించారు. వారికి ప్రతీ నెల మూడు వేల రూపాయలు గౌరవ వేతనం అందించారు. టాల్ సంస్థ ఆధ్వర్యంలో 23, ఐసీసీ ద్వారా 32 పాఠశాలల్లో కొన్నేళ్ల పాటు విద్యార్థులకు కంప్యూటర్ విద్యను బోధించారు. మొత్తం 18,087 మంది కంప్యూటర్ విద్యను నేర్చుకున్నారు. 2013 – 2014 విద్యా సంవత్సరంతో ఒప్పందం



ముగియడంతో శిక్షకులు వెళ్ళిపోయారు. చాలాకాలంగా వినియోగించకపోవడంతో కంప్యూటర్లు చెడిపోయాయి. వాటిని మరమ్మతు చేయించాలని ఉన్నతాధికారులు గతంలోనే ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. కానీ అందుకు నిధు లు కేటాయించకపోవడంతో వారు వెనుకడుగు వేశారు. పైగా అప్పటికే కంప్యూటర్లు పూర్తిగా చెడిపోయాయి. వాటి మరమ్మతుకు అధిక మొత్తం లో డబ్బు ఖర్చు అవుతుందని, అయినా పెద్దగా ఫలితం ఉండదని భావించి వదిలేశారు. దీంతో విద్యార్థులు కంప్యూటర్ విద్యకు దూరమయ్యారు. కంప్యూటర్లు కూడా పనికి రాకుండా పోయాయి. కొన్ని చోట్ల అపహరణకు గురైనట్లు తెలుస్తోంది.

# చిత్తశుద్ధి లేక చెత్త వృద్ధి

సత్తుపల్లి : పట్టణాన్ని సుందరీకరిస్తున్నామని పాలకులు ఒక వైపు చెబుతున్నారు. మరోవైపు అధికారులు తమ పర్యవేక్షణ లోపంతో ఆ స్వచ్ఛ లక్ష్యాన్ని పక్క దారి పట్టిస్తున్నారు. పట్టణంలోని తామర చెరువు సమీపంలోని మూసివేసిన పాత ఎన్టీఆర్ కాలువలో చెత్తాచెదారంతో నిండిపోవడం అధికారుల పనితీరుకు నిదర్శనంగా నిలుస్తోంది. తామర చెరువులో కూడా పిచ్చిమొక్కలతో పాటు ప్లాస్టిక్ వ్యర్థాలు కన్పిస్తున్నాయి. సత్తుపల్లికి కొమ్మేపల్లిలో కేటాయించిన డంపింగ్ యార్డు నిర్మాణం పూర్తి కాకపోవడంతో పాటు పట్టణంలో పలువురు వ్యాపారస్థులు వ్యర్థాలను అక్కడ వేయడంతో గుట్టగుట్టలుగా చెత్తాచెదారం పేరుకుపోతోంది. ఇదేమని ప్రశ్నిస్తే పరిష్కారం చూపుతామని అధికారులు చెబుతున్నారేగానీ ఆచరణలో శూన్యమని ఆ చుట్టుపక్కల ప్రాంత ప్రజలు వాపోతున్నారు. అదేవిధంగా ఈ ప్రాంతంలోనే ప్రజలు ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్‌కు వస్తున్నారు. ఆహ్లాదం కోసం తామర చెరువు వైపునకు వచ్చే ప్రకృతి ప్రేమికులు అటు వైపు వెళ్లడమే మానేశారు. పట్టణంలో అన్ని వ్యర్థాలను ఇక్కడే పడవేస్తున్నారు. పట్టణంలో మునిసిపాలిటీ ఆధ్వర్యంలో వ్యర్థాలను ప్రత్యేకంగా అధికా రులు తరలిస్తున్నప్పటికీ వారికి రుసుం చెల్లించాల్సి వస్తుందనే కారణంగా వ్యాపారస్థులు వ్యర్థాలను రాత్రి సమయాల్లో తీసుకొచ్చి పడేస్తున్నారు. మునిసిపాలిటీ ట్రాక్టర్లు కొన్ని చెత్తను ఇక్కడే వేస్తున్నట్లు సమాచారం. ఇంకా చెత్తను రాత్రీప గలూ తేడాలేకుండా తగులబెట్టడంతో సమీప ప్రజలు శ్వాసకోశ వ్యాధులతో ఇబ్బందిపడుతున్నారు.ట్టగుట్టలుగా చెత్తాచెదారం పేరుకుపోతోంది. ఇదేమని ప్రశ్నిస్తే పరిష్కారం చూపుతామని అధికారులు చెబుతున్నారేగానీ



ఆచరణలో శూన్యమని ఆ చుట్టుపక్కల ప్రాంత ప్రజలు వాపోతున్నారు. అదేవిధంగా ఈ ప్రాంతంలోనే ప్రజలు ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్‌కు వస్తున్నారు. ఆహ్లాదం కోసం తామర చెరువు వైపునకు వచ్చే ప్రకృతి ప్రేమికులు అటు వైపు వెళ్లడమే మానేశారు. పట్టణంలో అన్ని వ్యర్థాలను ఇక్కడే పడవేస్తున్నారు ఇక చెత్తపై పందులు, కుక్కలు స్వైరవిహారం, దోమలవ్యాప్తి చెప్పనలవికాకుండా ఉంది. తామరచెరువు, పాత ఎన్టీఆర్ కాలువలను డంపింగ్‌యార్డుకు కేటాయించలేదు. ఇక్కడ చెత్త వేయడం సరైంది కాదు. పట్టణాభివృద్ధిలో భాగంగా త్వరలోనే డంపింగ్ యార్డు నిర్మాణం పూర్తి కానుంది. ప్రజలు, వ్యాపారవాణిజ్య సముదాయల నిర్వాహకులు చెత్తను తమ ట్రాక్టర్లలోనే వేసి సహకరించాలి. నిబంధనలు పాటించకపోతే తగిన చర్యలు తీసుకుంటాం.

# పుదీనా ఆకులతో ఎన్ని ఉపయోగాలు కలుగుతాయో తెలిస్తే..!

మనం వంటల తయారీలో ఉపయోగించే వాటిల్లో పుదీనా కూడా ఒకటి. వంటల తయారీలో దీనిని ఉపయోగించడం వల్ల వంటల రుచి పెరగడమే కాకుండా ఆరోగ్యానికి కూడా మేలు కలుగుతుంది.పదీనాతో మనం పచ్చడిని, రైస్ ను కూడా తయారు చేస్తూ ఉంటాం. పుదీనా చక్కని సువాసనను కలిగి ఉండడమే కాకుండా ఔషధ గుణాలను కూడా కలిగి ఉంటుంది. దేశవాళీ పుదీనా తీపి రుచిని కలిగి వాడిన వెంటనే వేడి చేసి తరువాత చల్లదదాన్ని కలిగించే గుణం కలిగి ఉంటుంది. మనం తినే ఆహారాన్ని త్వరగా జీర్ణం చేసి పొట్టలోని దోషాలను తొలగించి పొట్టకు బలాన్ని చేకూర్చడంలో ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. వాంతులను, అపస్మారక స్థితిని, తెరలు తెరలుగా వచ్చే కడుపు నొప్పిని, పాండు రోగాన్ని కూడా పుదీనా నయం చేస్తుంది. పుదీనా ఆకులతో కషాయాన్ని చేసి భరించ గలిగే వేడిగా ఉన్నప్పుడు ఆ కషాయంతో స్నానం చేయడం వల్ల చర్మ వ్యాధులు అన్నీ తగ్గుతాయి. పుదీనాతో పచ్చడిని చేసుకుని తినడం వల్ల అన్నాన్ని ఇష్టపడని వారికి, అన్నం చూడగానే వాంతి చేసుకునే వారికి, అజీర్తి ఉన్న వారికి, రుచి కోల్పోయిన వారికి ఆయా సమస్యలు తగ్గుతాయి. పుదీనా ఆకులను కడిగి దంచి రసాన్ని తీసి ఆ రసంలో చక్కెరను కలిపి కొద్ది కొద్దిగా నాలుకతో నాకుతూ ఉంటే వెక్కిళ్లు తగ్గుతాయి. పిల్లలకు కడుపులో నులి పురుగులు ఉన్నప్పుడు వయసును బట్టి పావు టీ స్పూన్ నుండి ఒక టీ స్పూన్ పుదీనా రసాన్ని రెండు పూటలా తాగిస్తూ ఉంటే కడుపులో పురుగులు నశిస్తాయి. పెద్దలు దీనికి రెట్టింపు మోతాదులో పుదీనా రసాన్ని తీసుకోవడం వల్ల కడుపులో నులి పురుగులు నశిస్తాయి.

పుదీనా ఆకులను కడిగి ఎండబెట్టి పొడిగా చేసి నిల్వ చేసుకోవాలి. దీనిని మంచి నీటితో కలిపి నూరి రాత్రి పూట జుట్టుకు రాసి ఉదయాన్నే కడిగేయడం వల్ల వెంట్రుకలు గట్టి పడి రాలకుండా ఉ



ంటాయి. రాలిన వెంట్రుకల స్థానంలో మరలా కొత్త వెంట్రుకలు వస్తాయి. పుదీనా ఆకులను ఎండబెట్టి ఆ ఆకులను వస్త్రాల మధ్యలో ఉంచడం వల్ల వస్త్రాలకు పురుగులు పట్టకుండా ఉంటాయి. పుదీనా రసాన్ని 2 టీ స్పూన్ల మోతాదులో తీసుకుని దానికి ఒక టీ స్పూన్ తేనెను కలిపి మూడు పూటలా తీసుకుంటూ ఉండడం వల్ల విరేచనాలు తగ్గుతాయి. ఒక గ్లాస్ నీటిలో 10 పుదీనా ఆకులను వేసి ఒక కప్పు అయ్యే వరకు మరిగించి వడకట్టి దానిలో కొద్దిగా ఉప్పును వేసి కలిపి తాగడం వల్ల కడుపు నొప్పి తగ్గుతుంది. 2 టీ స్పూన్ల పుదీనా రసంలో రెండు చిటికెల యాలకుల పొడిని కలిపి తాగడం వల్ల కడుపు ఉబ్బరం తగ్గుతుంది. పుదీనా రసానికి సమపాళ్లలో నువ్వుల నూనె కలిపి నూనె మిగిలే వరకు మరిగించి నిల్వ చేసుకోవాలి. ఈ తైలాన్ని పై పూతగా రాయడం వల్ల వాత నొప్పులు, వాపులు తగ్గుతాయి. ఈ తైలాన్ని విరిగిన ఎముకలపై రాయడం వల్ల ఎముకలు త్వరగా అతుక్కుంటాయి. ఈ తైలాన్ని రాయడం వల్ల చచ్చుబడిన చేతులు, కాళ్లు మామూలు స్థితికి వచ్చి నడవగలుగుతారు. ఈ విధంగా పుదీనాను వంటలలోనే కాకుండా మనకు వచ్చే అనారోగ్య సమస్యలను నయం చేయడంలో కూడా ఉపయోగించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

# గోమాబాయి..?

చాలాకాలం క్రితం, మహారాష్ట్రలో గోమాబాయి అనే పేద పండరీనాథునికి మహాభక్తురాలు ఉండేది. ఆమె ఎప్పుడూ హరినామ సంకీర్తనం, బిక్షాటనతో దేహ పోషణ. వితంతువు, సంతానహనురాలు, అత్యంత పేదరాలు. తనకు వచ్చిన బిక్షలో తన శరీరపోషణకు ఎంత అవసర మో అంత ఉంచుకుని, మిగిలినది ఇతర పేదలకు పంచిపెట్టేది.ఒక్కోసారి తనకు వచ్చిన పిండి, బియ్యంలాంటి మూల పదార్థాలు దాచి, ఆ ఊరికి వచ్చిపోయే భాగవత బృందాలకు వండి పెట్టి భాగవత కైంకర్యం చేసేది. ఒకనాడు పండరీపురంలో మహోత్సవం దర్శించాలని ఆ ఊరినుండి ఎంతో మంది భాగవతులు బృందాలుగా ఏర్పడి వెళున్నారు. గోమాబాయి తానుకూడా వెళ్ళాలనుకుని బయలుదేరడానికి నిశ్చయించుకుంది. తన దగ్గరనున్న కొంచెం సత్తు పిండిని మూటకట్టు కుని రంగారంగా



అంటూ కాలినడక న బయలుదేరింది. మార్గమధ్యంలో కొంచెం పిండితో రొట్టెలు చేసుకుని తిని మళ్ళీ బయలుదేరేది. అలా నడి చి నడిచి భీమానది తీరం చేరింది. మర్నాడే మహోత్సవ ఆరంభం. భీమనాది పొంగు మీద ఉండడంతో కచ్చితంగా పడవ మీదే తీరం దాటా ల్సిన పరిస్థితి ఏర్పడింది. గోమా బాయి దగ్గర సత్తుపిండి తప్ప ఒక్క కాసు కూడాలేదు. ధనం ఉన్నవాళ్లు పడవలు ఎక్కి తీరం దాటి పండరీపు రానికి వెళ్తున్నారు. ఈమె దగ్గర ఒక్క కాసు కూడా లేకపోవడంతో పడవ నడిపే వాళ్ళు ఈమెను ఎక్కించుకోలేదు. ఎంతోమందిని బతిమాలింది, కానీ ఎవరూ పట్టించు కోలేదు. గట్టు మీద కూర్చున్న గోమాబాయి హరినామ సంకీర్తనలు చేసుకుంటూ కూర్చుంది. గోమాబాయి "అయ్యా, పండరీనాథా, నీ పండుగ చూడాలన్న కోరికతో వచ్చాను. నా ప్రాప్తం

ఇంతేనేమో. ఇక్కడినుండి ఆ వెలుగులను చూసి తృప్తిపడమని చెప్తున్నావా తండ్రీ" అనుకుంది. సరిగ్గా అప్పుడే ఒక ఖాళీ పడవ గోమాబాయి ఉన్న తీర్థం వైపు వచ్చింది. ఆ పడవ నడిపే వాడు ఆ ముసలవ్వను చూసాడు. పలకరించాడు. గోమాబాయి పులకరించి పోయింది. తన కష్టా న్ని చెప్పుకుంది. అవతలి గట్టుకు చేర్చు నాయనా, నీకు పుణ్యముంటుంది, అని వేడుకుంది.

ఆ యువకుడు నేను చేరుస్తాలే, ఇక్కడంతా బురదగా ఉంది, నీవు నడవలేవు అని అవ్వని చిన్నపిల్లని ఎత్తుకున్నట్టు ఎత్తుకుని పడవ వరకూ తీసుకెళ్లి జాగ్రత్తగా పడవలో కూ ర్చోబెట్టి అవతలి వడ్డుకు తీసుకెళ్లాడు. పడవనడుపుతూ అవ్వ కష్టసుఖాల గురించి అడిగాడు. కష్టం ఏముంది నాయనా, సమయానికి పాండురంగడిలా వచ్చి నన్ను అవతలకి చేరుస్తున్నావు. ఆ రంగనాథుడి ం వైభోగం చూడబోతున్నాను, ఇక కష్టాలెక్కడుంటాయి అంది. అవతలి తీరంలో కూడా బురద అంటకుండా ఎత్తుకుని నేలపై దిగబెట్టాడు యువకుడు. గోమాబాయి తన దగ్గర ఉన్న పిండిలో సగభాగం ఇవ్వబోయింది. వద్దు పొద్దుటి నుండి చాలానే సంపాదించాను. ఆ సత్తుపిండిని రొట్టెలుగా చేసి ఎవరైనా భాగవతులకు పెట్టు అని చెప్పి వెళ్ళిపోయాడు. గోమాబాయి ఉత్సవంలోమునిగిపోయింది.మర్నాడు నదిలో స్నానంచేసి, గుడికెళ్లింది. స్వామిని సేవించుకుంది.

తరువాత జ్ఞాపకం వచ్చింది. తన దగ్గరవున్న సత్తుపిండిలో సగభాగం రొట్టెలు చేసి ఎవరైనా భాగవతులకు ఇవ్వాలి. గోమాబాయి నీరసంగా ఉంది. ఏ భగవతులకైనా రొట్టెలు దానం చేసి కానీ ఆమె ఏమీ తినకూడదని నియమం పెట్టుకుంది. ఒక్క బ్రాహ్మణుడూ రాలేదు. శోష వచ్చి పడిపోయేలా వుంది. ఆ క్షణంలో ఒక వృద్ధ బ్రాహ్మణుడు వచ్చాడు. "అమ్మా, ఆకలిగా ఉంది, ఏదైనా ఆహారం వుందా?" అని అడిగాడు గోమాబాయిని. తన దగ్గరఉన్న పిండితో రెండు రొట్టె లు చేసి ఉంచింది. దాంట్లో ఒకదాన్ని తీసి వృద్ధుడికి ఇచ్చింది. ఆ వృద్ధుడు ఆ రొట్టె తిని, దీవిం చాడు. కానీ, తన వెంట ఉన్న వృద్ధురాలికి కూడా పెట్టమ్మా అన్నాడు.తన గురించి ఉంచుకున్న రొట్టె ఇచ్చింది. ఆమె నోట్లో రొట్టె పెట్టుకుందో లేదో, వృద్ధ దంపతులు పాండురంగడు, రుక్మిణీ మాతగా దర్శనం ఇచ్చారు. గోమాబాయి సంతోషంతో కళ్ళలో నీళ్లుధారగా కారుతుండగా వారి పాదాలపై పడిపోయింది. వారు గోమాబాయిని లేవనెత్తి "మేము నిన్ను ఎప్పుడో మా ఆంత రంగిక భక్తురాలిగా స్వీకరించాము. అందుకే, రాత్రి పడవ వానిగా, విప్రదంపతులుగా, ఇప్పుడు యదార్థ రూపాల్లో దర్శనమిచ్చాము.దు:ఖాన్ని మాని, మమ్మల్ని సేవించుకో. నీకు త్వరలోనే నా సన్నిధిలో స్థానం ఇస్తాను" అని వెళ్లిపోయారు. అంత్యకాలంలో కృష్ణునిలో ఐక్యమయిపోయింది.

# సృజనాత్మకం.. పర్యావరణ హితం..



అహ్మదాబాద్‌లోని సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ అండ్ టెక్నాలజీ (సిఇపిటి)కి చెందిన ఎనిమిది మంది స్నేహితులు ఒక ఆర్కిటెక్చర్ కంపెనీని స్థాపించి అనేక ప్రాజెక్టులు చేపడుతున్నారు. గ్రామీణ భారతదేశంలో కమ్యూనిటీ అభివృద్ధికి, సుస్థిరతకు ఆర్కిటెక్చర్‌ను ఒక మార్గంగా భావించి పర్యావరణ అనుకూల నిర్మాణాలను చేపడుతున్నారు. 2017లో కళాశాల చివరి సంవత్సరం చదువుతున్నప్పుడు మోనిక్ షా, అమన్ అమీన్, కిషన్ షా, కృష్ణ పారిఖ్, వేదాంతి అగర్వాల్, నిషితా పర్మార్, ప్రాసిక్ చౌదరి, మనుని పటేల్ అహ్మదాబాద్‌లో ఒక గ్రామాన్ని సందర్శించారు. అక్కడి సాంప్రదాయ గ్రామీణ వాస్తుశిల్పం, నిర్మాణానికి ఉపయోగించే వివిధ పద్ధతులను చూసి ఆశ్చర్యపోయారు. అందులోని పాఠాలను గ్రహించి వాటిని కెరీర్‌గా మార్చుకోవాలని నిర్ణయించుకున్నారు. స్థిరమైన నిర్మాణ సంస్థగా 'కంపార్ట్ మెంట్ ఎస్4' ప్రారంభించారు.

ప్రారంభంలో ప్రాజెక్టుల కోసం అహ్మదాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎయుడిఎ) వారి సహాయం కోరారు. అహ్మదాబాద్, గాంధీనగర్ మధ్య గ్రామాల్లో తక్కువ సంఖ్యలో టాయిలెట్లు, సరస్సుల కోసం నిర్మాణ సేవలను అందించే అవకాశం వారికి లభించింది. 2017లో తొలి ప్రాజెక్టు ప్రారంభించారు.

వారు తొలి ప్రాజెక్టుగా గిర్ జిల్లా బాదల్‌పరా గ్రామ పంచాయతీలో అంగన్‌వాడీ కేంద్రాన్ని నిర్మించారు. నిర్మాణానికి మట్టి, సున్నపురాయి, అక్కడక్కడా జాయింట్ కోసం సిమెంట్ వాడారు. ఇక్కడ వేసవిలో 45-50 డిగ్రీల ఉష్ణోగ్రత ఉంటుంది. అయితే ఈ బృందం నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం వేసవిలోనూ చల్లగా ఉంచుతుంది. పిల్లలకు డబ్బాలు, టైర్ల వంటి వాటితో ప్లే ఏరియా తయారు చేశారు. 12 రోజుల్లో రూ.2.5 లక్షల ఖర్చుతో ఈ ప్రాజెక్టును పూర్తి చేసి గ్రామస్తులకు అప్పగించారు. తద్వారా వారు అలాంటి నిర్మాణాలను స్వయంగా నిర్మించుకోవచ్చని ఈ బృందం ఆలోచన. ఆ తర్వాత నైనిటాల్ జిల్లా గగ్గుఖామ్ గ్రామంలో ఒక పాఠశాల నిర్మించారు. ఇది పూర్తిగా సిమెంటు రహితం. మట్టి, రాయి, కలపతో నిర్మించారు. భూకంపాలను తట్టుకోగల ఈ నిర్మాణాన్ని 17 రోజుల్లో పూర్తిచేశారు. గ్రామ ప్రవేశద్వారం వద్ద నిరుపయోగంగా ఉన్న సూచిక బోర్డుకు స్పీకర్‌తో కూడిన సైన్‌బోర్డును ఇన్‌స్టాల్ చేశారు. ఇందులో పక్షుల శబ్దాలు, జానపద పాటలు, వర్షపు శబ్దం రికార్డు అవుతుంది. ఎవరైనా అటుగా వెళ్లినప్పుడు ఒక మధురమైన స్వరం 'గగ్గుఖామ్‌కు స్వాగతం' అని చెప్తుంది. ఇది గ్రామస్తులకు ఎంతగానో నచ్చింది.

వీరు నిర్మించిన వాటిలో హరిద్వార్ జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రం ముఖ్యమైనది. గతంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం సమీపంలోనే గ్రామస్తులు వ్యర్థాలను పారబోయడంతో అపరిశుభ్రంగా తయారైంది. దీంతో 25 ట్రాక్టర్ల వ్యర్థాలను బయటకు తీసి కొత్త నిర్మాణం పూర్తి చేశారు. పిల్లలకు ఆటస్థలం ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలు ముఖ్యమైన సమావేశాలు నిర్వహించుకునే విధంగా అంగన్‌వాడీ భవనాన్ని నిర్మించారు. ఈ నిర్మాణాన్ని చూసిన ఐసిడిఎస్ వారు ఉత్తరాఖండ్‌లోని ప్రతి జిల్లాకు రెండు చొప్పున అంగన్‌వాడీ కేంద్రాలకు డిజైన్లు చేసే అవకాశాన్ని ఈ బృందానికే అప్పగించారు.

పౌరీ జిల్లాలో స్థానిక సంస్కృతి, ప్రజల ద్వారా పర్యాటకాన్ని ప్రోత్సహించాలని సిఎస్4 నిర్ణయించింది. దీనికోసం ఖిర్సు గ్రామంలో



ఒక నెల పాటు పరిశోధన చేసి ఒక పర్యాటక కేంద్రాన్ని నిర్మించారు. ఇందులో గ్రౌండ్ ఫ్లోర్‌లో వంటగది, పై అంతస్తులో మ్యూజియం ఉంటాయి. గ్రామ చరిత్ర, పర్యాటక ప్రదేశాలు, జీవనశైలి, వ్యవసాయం, పండుగల గురించి పర్యాటకులకు అవగాహన కల్పించడానికి 12 ప్యానెళ్లను తయారు చేశారు. ఈ కేంద్రం చెక్క, రాయి, మట్టితో నిర్మించబడింది. దాదాపు రూ.60 లక్షలు వెచ్చించి కేంద్రాన్ని నిర్మించగా సుమారు 10 నెలల్లో సందర్శకుల రూ.8-10 లక్షల ఆదాయం వచ్చింది. గ్రామ ప్రజలకు ఈ కేంద్రం వరంగా మారింది.

ఐదేళ్ల వ్యవధిలో అనేక అద్భుతమైన ప్రాజెక్టులను నిర్వహించిన సిఎస్4 బృంద సభ్యులంతా బహుళ రంగాల్లో పని చేస్తున్నారు. ప్రతి భాగస్వామి ఒక్కో ప్రాజెక్టును చూసుకుంటున్నారు. ప్రస్తుతం సిఎస్4 క్లయింట్లలో నైనిటాల్ టూరిజం డిపార్ట్‌మెంట్, సూరత్ ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్, ఐఎస్‌సిఒఎన్ గ్రూప్, శంకర్ ఐస్‌క్రీమ్, మిడాస్ హాస్పిటాలిటీ గ్రూప్, యునిసెఫ్ ద్వారా వాటర్, శానిటేషన్ అండ్ హైజీన్ (వాష్) ప్రోగ్రామ్‌లు ఉన్నాయి. ప్రభుత్వం, ఎన్‌జిఒలు, ఫౌండేషన్లు, వివిధ సామాజిక సంస్థలు, వ్యక్తిగత, ప్రైవేట్ క్లయింట్లతో కలిసి పనిచేస్తూ గ్రామ, పట్టణ ప్రాంతాల్లో సుస్థిరమైన నిర్మాణాలే లక్ష్యంగా పని చేస్తున్నామంటున్నారు సిఎస్4 స్నేహితులు..


# పౌర హక్కుల మేధావి బాల గోపాల్..

పౌరహక్కుల ఉద్యమానికి అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చిపెట్టిన ఘనత బాలగోపాల్ కే దక్కుతుంది. బాలగోపాల్ ఒక మధ్యతరగతి తెలుగు బ్రాహ్మణ దంపతుల ఎనిమిది మంది పిల్లలలో ఐదవ సంతానం- కందాళ్ళ పార్థనాథ శర్మ మరియు రాళ్ళపల్లి నాగమణి దంపతులకు బాలగోపాల్ 1952, జూన్ 10న బళ్ళారి, కర్ణాటకలో జన్మించాడు. ఆయన సోదరులలో ఒకరైన అనంత భారత సైన్యంలో డాక్టర్. . మాతామహుడు: ప్రముఖ సాహితీవేత్త రాళ్లపల్లి అనంత కృష్ణశర్మ. ఈటీవీ2లో చాలాకాలం తెలుగు వెలుగు కార్యక్రమానికి నిర్వాహకురాలు గా ఉన్న మృణాళిని సోదరి. ఒకటి నుంచి డిగ్రీ వరకు తిరుపతిలో ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ పూర్తి, వరంగల్ లోని ఆర్ఈసీ నుంచి గణితంలో పీహెచ్‌డీ, 1980లో కాకతీయ విశ్వ విద్యాలయంలో గణిత అధ్యాకు డిగా ఉద్యోగంలో చేరిక, 1985లో ఉద్యోగానికి రాజీనామా, అప్పటి నుంచి హక్కుల ఉద్యమానికే పూర్తిగా అంకితం అయ్యాడు. మూడు దశాబ్దాలుగా అవిశ్రాంత కృషి సలిపిన ప్రముఖ హక్కుల నేత, న్యాయవాది, హేతువాది మేధావి. హైదరాబాద్ లోని గుడిమల్కాపూర్ ప్రియా కాలనీలో నివసించాడు. ఆయన భార్య వసంత లక్ష్మి ఆంధ్రజ్యోతిలో పాత్రికేయురాలు. వారికి ప్రభాత అనే కుమారుడు కలిగాడు. మానవతా విలువల కోసం పోరు సల్పుతు, ఆదివాసీ ఉద్యమం నుంచి విప్లవోద్యమం వరకు, పౌరహక్కుల ఉద్యమం నుంచి మానవ హక్కులు ఉద్యమం వరకు, కూలీ పోరాటం నుంచి భూపోరాటం వరకు అన్నిరకాల ఉద్యమాలతో పెనవేసుకు పోయిన నాయకు డాయన. ఎక్కడ అన్యాయం, వివక్ష, అణిచివేత, అసమానతలు కనిపించినా నిష్కర్షగా, నిక్కచ్చిగా, నిర్భయంగా పోరాడాడు. ఈ క్రమంలో వచ్చిన బెదిరింపుల్ని ఏనాడూ లెక్కచేయలేదు. ఆయనపై ఎన్నోసార్లు భౌతిక దాడులు జరిగినా రెట్టించిన ఉత్సాహంతో పనిచేశాడు. బూటకపు ఎన్‌కౌంటర్లను వెలుగు లోకి తేవడంతో పోలీసులు ఆయనపై నక్సలైట్‌గా ముద్ర వేశారు. కొత్తగూడెంలో ఓసారి ఆయనపై దాడికి పాల్పడిన పోలీసులు చనిపోయాడని భావించి, మురికి కాల్వలో పడేసి వెళ్లగా పీడీఎస్‌యూ కార్యకర్తలు ఆయన్ను కాపాడారు. ఆయన మానవ హక్కుల ఉద్యమంతో పూర్తిగా సంబంధం కలిగి ఉన్న తరువాత చాలా కాలం తరువాత న్యాయవాదిగా మారడానికి ఎంచు కున్నాడు. బాలగోపాల్ 1983 మరియు 1997 మధ్య ఆంధ్రప్రదేశ్ సివిల్ లిబర్టీస్ కమిటీ (ఎపిసిఎల్సి) ప్రధాన కార్యదర్శిగా పనిచేశాడు. ఎపిసిఎల్‌సి లో అభిప్రాయ భేదాల తరువాత, అతను ఎపిసిఎల్‌సిని వదిలి మానవ హక్కుల ఫోరంను ఏర్పాటు చేశాడు. 26 సంవత్సరాల కాలంలో, అతను ఆంధ్రప్రదేశ్ మరియు ఇతర ప్రాంతాలలో ప్రభుత్వ దళాలు వేలాది మంది చట్టవిరుద్ధ హత్యల కేసులను నమోదు చేశాడు. 1980 ల చివరలో మావోయిస్టులు చేసిన కిడ్నాప్ వరుస సందర్భంగా, అప్రమత్తమైన సంస్థ ప్రజా బంధు ( ?ఫ్రెండ్స్ ఆఫ్ ది పీపుల్ ) ఆయనను అపహరించి, ఇద్దరు పోలీసు అధికారులను నక్సలైట్ కస్టడీ నుండి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర పోలీసుల తో సంబంధాలున్నాయని అనుమానించిన ఈ సంస్థ, అపహరణకు గురైన పోలీసులను తిరిగి ఇచ్చిన తర్వాతే ఆయనను విడుదల చేసింది. బాలగోపాల్ 90 దశక ప్రారంభం వరకు ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లీలో ప్రచురించిన అనేక వ్యాసాలలో మాండలిక మార్క్సిస్ట్ పద్ధతిని అనుసరించాడు. సోవియట్ యూనియన్ పతనంతో తీవ్ర మనస్తాపానికి గురైన బాలగోపాల్ సమాధానాల కోసం మార్క్సిజంలో మానవతావాద సంప్రదాయాలను అన్వేషించడం ప్రారంభించాడు. 90 వ దశకంలో ఆయన వ్యాసాలు ఈ మార్పును ప్రతిబింబిస్తాయి. రాజ్య హింస తోపాటు ప్రైవేటు హింసను ఆయన వ్యతిరేకించాడు. నక్సల్బరీ ఉద్యమానికి ఎంతోమంది కార్యకర్తలను అందించిన ఆయన ఆ తర్వాత క్రమంలో విప్లవపార్టీల వైఖరిని తప్పుబట్టారు. ప్రజలకు చేరువకావడంలో ఎం.ఎల్ పార్టీలు విఫలమయ్యాయని విమర్శిం చారు. ఆయన రాసిన 'నక్సల్బరీ ఉద్యమం, గమ్యం, గమనం', 'చీకటి కోణం' పుస్తకాలు సంచలనం సృష్టించాయి.

మావోయిస్టుల హింస చర్యలపై ఆయన బహిరంగంగా విమర్శించడం నక్సలైట్ల నుండి తీవ్ర విమర్శలను ఆకర్షించింది. పశ్చిమ బెంగాల్‌లోని లాల్ ఘడ్ లో జరిగిన హింసపై ఆయన చేసిన వ్యాఖ్యల తరువాత, మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మల్లోజుల కోటేశ్వర్ రావు... బాలగోపాల్‌ను లాల్ గఢ్ నిరోధక ప్రాంతాన్ని సందర్శించి నిజమైన చిత్రాన్ని తెలుసుకోవాలని సవాలు చేశాడు. ఆయన 2008 లో భారతదేశ ప్రణాళికా సంఘం ఏర్పాటు చేసిన తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలలో అభివృద్ధి సవాళ్ళపై నిపుణుల సమూహంలో సభ్యుడిగా పనిచేశాడు. మానవ హక్కులు అవిభక్త మైనవని ఆయన నమ్మాడు. అతను తన సరళమైన జీవనానికి మరియు ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లీలో క్రమం తప్పకుండా కనిపించే విశ్లేషణాత్మక వ్యాసాలకు ప్రసిద్ధి చెందాడు. ఇపిడబ్ల్యులోని అతని కథనాలలో ఇందిరా గాంధీ పాలన, రిజర్వేషన్ల సమస్య, వివిధ ప్రదేశాలలో ఎప్పటికప్పుడు మానవ హక్కుల ఉల్లంఘన, గుజరాత్ అల్లర్లు, ప్రత్యేక ఆర్థిక మండలాలు, భూసేకరణ, ఆంధ్రప్రదేశ్‌లోని షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ, వైయస్ఆర్ ప్రభుత్వం మరియు సిపిఐ-మావోయిస్టుల మధ్య చర్చలు తదితరాలతో ఆయన పాత్ర విడదీయరానిది. రాడికల్ విప్లవం కోసం తాము కృషి చేస్తున్నామని చెప్పుకునే వారి మానవ హక్కుల ఉల్లంఘనను ఆయన తెలుగు వ్యాసం 'చీకటి కోణాలు' లో ప్రత్యక్షంగా ప్రశ్నించారు. మానవ హక్కుల ఫోరం ఏర్పడిన తరువాత, అతను తన కార్య కలాపాలను విస్తరిం చాడు. జమ్మూ కాశ్మీర్, గుజరాత్, పశ్చిమ బెంగాల్ మరియు ఒరిస్సాలో తీవ్రమైన సామాజిక గందరగోళానికి గురైన ప్రాంతాలను సందర్శించాడు. ఒరిస్సాలో అతని నిజనిర్ధారణ బృందాలు రాయగడ జిల్లాను సందర్శించాయి. ప్రధాన స్రవంతి రాజకీయ పార్టీల పనితీరులో ఉన్న వంచనను ఆయన విశ్లేషించాడు, బహిర్గతం చేశాడు. బాల గోపాల్ దాదాపు ఒక దశాబ్దం క్రితం న్యాయశాస్త్రం అభ్యసించడం ప్రారంభించాడు. పోలీసులు హత్యలను ఎదుర్కో వటానికి సంబంధించిన డజన్ల కొద్దీ కేసులను వాదించాడు. ఎన్‌కౌంట ర్లలో పాల్గొన్న పోలీసులపైన హత్యానేరం నమోదు చేయాలని ఆయన గట్టిగా వాదించి విజయం సాధించాడు. ఈ రాష్ట్రంలో ఆయన అడుగుపెట్టని పల్లె లేదు, పట్టణం లేదు. అరణ్యాల నుంచి జనారణ్యాల వరకూ ఎక్కడ ఏ సమస్య తలెత్తినా ఆయన తప్పని సరిగా ఆ ప్రాంతానికి వెళ్లి అధ్యయనం చేసేవాడు. అందుకే మన భౌగోళిక, నైసర్గిక స్థితిగతులపై ఆయనకున్న జ్ఞానం అపారం. ఆయన అక్టోబర్ 8, 2009 రాత్రి హైదరాబాద్ లోని బంజారా హిల్స్ లో గుండెపోటుతో మరణించాడు.

# మీ ఆధార్‌లో ఈ తప్పులున్నాయా..?

ప్రస్తుత రోజుల్లో ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డ్ ను తప్పక కలిగి ఉండాలి. దాదాపు అన్ని పనులకూ ఆధార్ అనేది తప్పనిసరి అయిపోయింది. అడ్రెస్స్ ప్రూఫ్ కోసం, ఏజ్, నేటివిటీ, ఇలా అన్నిటికీ ఆధార్ అనేది ప్రదానం.ఈ ఎం ఐ లు తీసుకోవాలి అన్నా, లోన్ లు




గట్రా ఇలా ఎన్నో వాటికి ఆధార్ కార్డ్ కావాల్సిందే. అయితే ఆధార్ కార్డ్ లో కనుక సదరు వ్యక్తి వివరాలు సరిగా లేకపోతే ఇబ్బందుల పాలు కావాల్సిందే. అయితే చాలా మందికి ఆధార్ కార్డ్ లో సరైన వివరాలు పలు సాంకేతిక లోపాలు, మరియు పలు కారణాల వలన కరెక్ట్ వివరాలు నమోదు అయి ఉండవు. పేరులో అక్షర దోషాలు, గుర్తు పట్టలేకుండా ఉండే ఫోటోలు, అడ్రస్‌లో మార్పులు ఇలాంటి సమస్యలు చాలానే ఉంటాయి. అయితే వివరాలు సరిగా ఉంటే కానీ పనులు కావు. అలాంటప్పుడు ఇక ఆధార్ కార్డ్ లో వివరాలు సరి చేసుకోవడానికి జనాలు వాటిని పట్టుకుని ఆధార్ సెంటర్లకు , తహసిల్దార్ ఆఫీసర్ వంటి వారి దగ్గరకు పరుగులు తీస్తుంటారు. అయినా అందరికీ పనులు జరగవు. ఇలా ఆధార్ కార్డ్ కోసం చాలామంది ఇబ్బంది పడుతుంటారు. కాగా ఇలాంటి వారి కోసం సరికొత్త సర్వీసును అందుబాటులోకి తీసుకు రానున్నది ప్రభుత్వం. భారతదేశంలోని మారుమూల ప్రాంతాలలో ఇంటింటికీ వెళ్లి ఆధార్ నంబర్‌ను మొబైల్ నంబర్‌లతో లింక్ చేయడం, వారి వివరాలను అప్‌డేట్ చేయడం, అలాగే ఈ తరహా వాటిని అప్డేట్ చేయడం వంటి పనులను ఇక నుంచి పోస్ట్‌మ్యాన్లు నిర్వహించేలా కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఇందు కోసం ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్‌కు చెందిన 48,000 మంది పోస్ట్‌మెన్‌లకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ఇప్పటికే శిక్షణనిస్తోంది. అంతే కాకుండా వారికి తమ విధులను సక్రమంగా నిర్వర్తించడానికి అవసరం అయినా కార్డ్ హోల్డర్, ల్యాప్ ట్యాప్, డెస్క్ ట్యాప్ వంటి అవసరమైన వాటిని పోస్ట్‌మెన్‌లకి ఇచ్చేందుకు సర్వం సిద్ధం చేస్తోంది సర్కారు. పోస్టుమెన్‌లతో పాటు ప్రస్తుతం ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ యొక్క కామన్ సర్వీస్ సెంటర్‌లో పనిచేస్తున్న దాదాపు 13,000 మంది బ్యాంకింగ్ కరస్పాండెంట్‌లను కూడా ఇందు కోసం అదనంగా వినియోగించనున్నట్లు చెబుతున్నారు. తద్వారా అందరికీ అందుబాటులో సర్వీసులు ఉంటాయని త్వరగా పనులు పూర్తి అవుతాయని చెబుతున్నారు.

# తగ్గిన కొత్త డీమ్యాట్ ఖాతాలు..

కొంత కాలంగా స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడుదొడుకులకు లోనవుతున్నాయి. దీని ప్రభావం కొత్తగా మార్కెట్‌లో ప్రవేశించాలనుకునే వారిపై పడింది. జూన్ నెలలో కొత్తగా 17.9 లక్షల డీమ్యాట్ ఖాతాలు మత్రమే తెరిచారు. 2021 ఫిబ్రవరి తరువాతే ఇదే అతి తక్కువ. సాధారణంగా మార్కెట్‌లో కొత్తగా ప్రవేశించే వారు చిన్న, మధ్యతరహా షేర్లలోనే పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతారు. ఇలాంటి కంపెనీల షేర్లు తక్కవ రేటులోనే అందుబాటులో ఉండటం ప్రధాన కారణం, కొత్తగా మార్కెట్లోకి ప్రవేశించే వారు నష్టభయాలు తక్కువగా ఉన్న షేర్లనే ఎంపిక చేసుకుంటారు. ప్రస్తుతం స్మాల్, మిడ్‌క్యాప్ షేర్లు విలువలో భారీ పతనం నమోదవుతోంది. దీని వల్లే కొత్తగా మార్కెట్‌లోకి ప్రవేశించాలనుకునే వారు వేచి చూసే ధోరణిలో ఉన్నారని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నారు. స్టాక్‌మార్కెట్లు అత్యున్నతంగా ఉన్న 2021 అక్టోబర్‌లో అత్యధికంగా 35 లక్షల డీమ్యాట్ అకౌంట్‌లను తెరిచారు. రష్యా- ఉక్రెయిన్ యుద్ధం, చమురు ధరలు భారీగా పెరగడం, రూపాయి పతనం , ద్రవ్యోల్బణం పెరుగుదల, ఆర్థిక మాంద్యం భయాలు ఇలా పలు కారణాలతో మార్కెట్లు తీవ్రమైన ఆటుపోట్లకు గురవుతున్నాయి. ఈ కారణాలతోనే మార్కెట్‌లో క్రయ విక్రయాలు కూడా తగ్గాయి. మార్కెట్‌లో ఎంతో అనుభం ఉన్న వారు సైతం నష్టభయాలకు గురవుతున్నారు. ఈ పరిస్థితుల్లో కొత్తవారు మార్కెట్‌లోకి ప్రవేశించే సాహసం చేయడంలేదు. ఫలితంగానే డీమ్యాట్ ఖాతాల సంఖ్య గణనీయంగా తగ్గడానికి కారణమని మార్కెట్ నిపుణులు చెబుతు న్నారు. గత మూడు సంవత్సరాలుగా స్టాక్ మార్కెట్‌లో ప్రవేశించేవారి సంఖ్య పెరుగుతూ వచ్చింది. 2019-20 సంవత్సరంలో 50 లక్షల డిమ్యాట్ ఖాతాలు , 2020-21 సంవత్సరంలో 1.5 కోట్లు, 2021-22 సంవత్సరంలో 3 కోట్ల డీమ్యాట్ ఖాతాలు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం మొత్తం డీమ్యాట్ ఖాతాల సంఖ్య 9.65 కోట్లుగా ఉన్నాయి.

# కంటి చూపు మందగిస్తోందా..!



విటమిన్లు మనను ఆరోగ్యంగా ఉంచేందుకు సహాయం చేస్తుంది. ఆరోగ్యంగా ఉండటానికి, వ్యాధులతో పోరాడటానికి, మన శరీరానికి వివిధ విటమిన్లు, ఖనిజాలు అవసరం. అయితే, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకున్నప్పటికీ, మన శరీరంలో కొన్నిసార్లు పోషకాల లోపం ఏర్పడుతుంది. కొన్ని విటమిన్ల లోపం వల్ల చూపు మందగిస్తుంటుంది. రాత్రిపూట చూడటంలో సమస్యలను ఎదుర్కొంటారు. అంటే వారి కంటి చూపు బలహీనపడిందని అర్థం. వృద్ధాప్యంలో ఎవరికైనా ఇలా జరిగితే, అది పెరుగుతున్న వయస్సుకు సంకేతం కావచ్చు, కానీ యువకులు లేదా మధ్య వయస్కులు ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటున్నట్లయితే.. వారి శరీరంలో కొన్ని ముఖ్యమైన పోషకాల కొరత ఉందని అర్థం. సాధారణంగా 3 విటమిన్లు లేకపోవడం వల్ల కంటిచూపు బలహీనపడుతుందని భారతదేశపు ప్రముఖ పోషకాహార నిపుణులు అంటున్నారు. మన శరీరంలోని వివిధ లోపాల గురించి చెప్పే సంకేతాల ఏంటో మనం తెలుసుకుందాం..


రోజువారీ ఫుడ్ మెనూలో ఈ విటమిన్లను చేర్చండి..

1. విటమిన్ ఎ: సంపూర్ణ దృష్టిని కలిగి ఉండాలంటే.. వైద్యులు తరచుగా విటమిన్ ఎ అధికంగా ఉండే ఆహారాన్ని కలిగి ఉండాలని సూచిస్తారు. మన శరీరంలో చాలా ముఖ్యమైనది ఇది. ఎందుకంటే చీకట్లో చూడడానికి సహాయపడే రోడాప్సిన్ను ఉత్పత్తి చేయడానికి విటమిన్ ఎ పని చేస్తుంది. అందువల్ల, విటమిన్ ఎ లోపం రాత్రి అంధత్వానికి దారితీస్తుంది. ఈ విటమిన్ లోపంతో కళ్ళ బయటి పొరకు రక్షణను కోల్పోతుంది. విటమిన్ ఏ లోపంతో రాత్రి సమయంలో ఏదీ సరిగ్గా కనిపించదు. దీని కోసం మీరు ఆకు కూరలు, బత్తాయి, బొప్పాయి, క్యారెట్, గుమ్మడికాయ తింటే మంచిది.2. విటమిన్ బి: మీ కంటి చూపు ఎప్పటికీ బలహీనంగా ఉండకూడదనుకుంటే.. విటమిన్ బి6, విటమిన్ బి9 , విటమిన్ బి12 లోపం లేని ఆహారాన్ని తినండి. ఇందుకోసం ఆకు కూరలు, డ్రై ఫ్రూట్స్, పప్పులు, బీన్స్, మాంసం, గింజలు, పాల ఉత్పత్తులు తీసుకోవాలి. 3. విటమిన్ "సి" విటమిన్: విటమిన్ "సి" కూడా కంటి చూపును మెరుగుపరచడానికి సమర్థవంతమైన పోషకంగా పరిగణించబడుతుంది. ఇది కంటి సైట్ను మెరుగుపరుస్తుంది. అస్పష్టమైన దృష్టి సమస్యను తొలగిస్తుంది. మీరు నారింజ, నిమ్మ, ఉసిరి, మొసంబి, జామ, బ్రోకోలీ, నల్ల మిరియాలు తీసుకుంటే ఈ పోషకాన్ని వీటిలో లభిస్తాయి.4. విటమిన్ ఇ: విటమిన్ 'ఇ' మన శరీరంలో యాంటీఆక్సిడెంట్గా పనిచేస్తుంది. ఇది ఫ్రీ రాడికల్స్ ప్రమాదం నుంచి మనలను రక్షిస్తుంది. దీన్ని సాధించడానికి.. మీరు ఆకుకూరలు, సాల్మన్ చేపలు, నట్స్, అవకాడో తినాలి.

# ప్రయాణాల్లో వాంతులు కాకుండా ఇలా చెయ్యండి..?


మనం గమనించేవుంటాం మనలో చాలా మంది వ్యక్తులు బస్సులో, రైలులో, కారులో లేదా విమానంలో మరేదైనా ఇతర వాహనంలో ప్రయాణిస్తున్నప్పుడు చాలా ఇబ్బందిగా ఫీలవుతారు. ఇలాంటి ప్రయాణాలు చేస్తున్నప్పుడు వాంతులు, తలతిరగడం, వికారం వంటి సమస్యలతో ఇబ్బంది పడుతుంటారు. విమాన ప్రయాణంలో మీ సీటు ముందు సిక్నెస్ బ్యాగ్ లేదా వాంతి చేసుకోవడానికి ఓ బ్యాగ్ ఉంటుంది. ఇది వాంతులు అయినప్పుడు ఉపయోగించేందుకు. అదే మనం బస్సులో ప్రయాణిస్తున్నప్పుడు అలాంటి సదుపాయాలు ఉండకపోవచ్చు. అయితే మీకు ఇలాంటి సమస్య ఉంటే ప్రయాణం చేసే సమయంలో ఈ మూడు వంటింటి పదార్థాలను మీ బ్యాగ్లో ఉంచుకోవడం మంచిది. నిమ్మకాయలు పూర్తిగా పోషక లక్షణాలను, ఔషధ స్వభావాన్ని కలిగి ఉంటాయి. రోగనిరోధక శక్తిని పెంచుతుంది.. అనేక అనారోగ్య సమస్యలను నివారిస్తుంది.. సిట్రస్ పండ్లలో ఇది కూడా ఒకటి.. ఇందులో విటమిన్లు మరియు మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. అయితే ఇది ప్రయాణ సమయంలో వాంతులు, వికారం లాంటి సమస్యలు వచ్చిన సమయంలో సహాయపడుతుంది. ప్రయాణ సమయంలో నిమ్మకాయను వెంట తీసుకెళ్లడం మంచిది. నిమ్మకాయ రసం కొద్దిగా నోట్లో వేసుకోవడం.. కాసేపు ఆ నిమ్మ వాసనను చూస్తే వాంతులు, వికారం ఉంటే వెంటనే ఆగిపోతాయి. కావాలంటే నిమ్మరసాన్ని వాటర్ బాటిల్ లో కూడా క్యారీ చేయవచ్చు.

మీరు మామూలు రోజుల్లో తప్పనిసరిగా అరటిపండు తింటూ ఉంటారు. అయితే ప్రయాణంలో ఉన్నప్పుడు బ్యాగ్లో పెట్టుకోండి. ఈ పండు పొటాషియంను పునరుద్ధరించే గుణం కలిగి ఉంటుంది.



వాంతిని చాలా వరకు దూరం చేస్తుంది. లాంగ్ డ్రైవ్ సమయంలో వాంతులు లేదా తల తిరగడం వంటి సందర్భాల్లో అరటిపండు తినండి. మనం వంటకాల్లో రుచిని పెంచేందుకు మసాలా దినుసులలో అల్లంను ఉపయోగిస్తుంటాం. కానీ మీకు ప్రయాణ సమయంలో వాంతులు అవుతున్నట్లు అనిపిస్తే.. ఇది మీకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ప్రయాణం చేస్తున్నప్పుడు వికారంగా అనిపించిన వెంటనే అల్లంను కొద్దిగా నోట్లో వేసుకోండి. ఇలా చేయడం వల్ల తక్షణ ఉపశమనాన్ని అందిస్తుంది. సమస్య పెరిగినప్పుడు మీరు పచ్చి అల్లంను బ్యాగ్లో తీసుకెళ్లండి. కావాలంటే అల్లం మిఠాయి, అల్లం టీ, థర్మాస్ఫ్లాస్క్లో అల్లం కలిపిన వేడినీళ్లు కూడా ఉంచుకోవచ్చు.కాబట్టి మీకు ఇలాంటి ఇబ్బంది కనుక ఉంటే ఖచ్చితంగా ప్రయాణాలు చేసేటప్పుడు ఇవి ఖచ్చితంగా వెంట తీసుకువెళ్ళండి.

# స్మార్ట్ఫోన్లకు చార్జింగ్ ఎప్పుడు పెట్టాలి..?



స్మార్ట్ఫోన్లో బ్యాటరీ అయిపోతుంది అనగానే వెంటనే మనం చార్జింగ్ పెట్టేస్తాం. కొందరు చార్జింగ్ పూర్తిగా కంప్లీట్ అయిపోయేదాకా ఉండి అప్పుడు చార్జింగ్ పెడతారు.ఇక కొందరు చార్జింగ్ పెట్టి రాత్రంతా ఫోన్లను అలాగే వదిలేస్తారు. ఇలా స్మార్ట్ఫోన్లను చాలా మంది రక రకాలుగా చార్జింగ్ పెడుతుంటారు. దీంతో ఏదో ఒక సమయంలో ఫోన్ బ్యాటరీ కచ్చితంగా పనిచేయడం మానేస్తుంది. లేదా కరెక్ట్గా పనిచేయదు. దీంతో సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. అయితే అసలు ఏ ఫోన్కైనా చార్జింగ్ ఎలా పెట్టాలి, ఎప్పుడు పెట్టాలి, ఎంత వరకు చార్జింగ్ పెడితే మంచిది.

ఏ స్మార్ట్ఫోన్కు చార్జింగ్ పెట్టినా కచ్చితంగా దాంతోపాటు వచ్చిన కంపెనీ చార్జర్నే వాడాలి. ఒక వేళ ఆ చార్జర్ అందుబాటులో లేకపోతే దాని వోల్టేజ్కు సమానంగా ఉండే మరో చార్జర్ను వాడాలి. లేదంటే ఇబ్బందులు వస్తాయి. కంపెనీతో వచ్చిన చార్జర్ కాకుండా ఎప్పుడు పడితే అప్పుడు ఏ చార్జర్తో పడితే దాంతో చార్జింగ్ చేయకూడదు. ఇలా చేస్తే బ్యాటరీ నాణ్యత తగ్గుతుంది. దాని లైఫ్ తక్కువ కాలం వస్తుంది. దీంతో చాలా త్వరగా బ్యాటరీ మార్చాల్సి వస్తుంది. చాలా మంది ఫోన్లకు బ్యాక్ కేస్లు వేస్తుంటారు. దీని వల్ల ఫోన్లపై గీతలు పడకుండా ఉంటాయని, కింద పడ్డా అంత త్వరగా పగలవని వారు భావిస్తారు. అయితే అది కరెక్టే అయినప్పటికీ, ఫోన్ను చార్జింగ్ పెట్టే సమయంలో మాత్రం అలాంటి బ్యాక్ కేస్లను తీసేయాలి. లేదంటే ఫోన్ చార్జింగ్ పెట్టినప్పుడు వచ్చే హీట్ సరిగ్గా బయటకు పోక అది డివైస్ ప్రదర్శనపై ప్రభావం చూపుతుంది. ఇలాంటి స్థితిలో ఒక్కోసారి ఫోన్లు పేలిపోయేందుకు కూడా అవకాశం ఉంటుంది.

చాలా మంది ఫోన్లు వేగంగా చార్జింగ్ అవడం కోసం ఫాస్ట్ చార్జర్లను, కెపాసిటీ ఎక్కువగా ఉన్న చార్జర్లను వాడతారు. అయితే అలా వాడకూడదు. ఫోన్తో వచ్చిన కంపెనీ చార్జర్ అయితే ఏమీ కాదు, కానీ అలా కాకుండా వేరే ఫాస్ట్ చార్జర్లను వాడితే బ్యాటరీ పేలేందుకు అవకాశం ఉంటుంది. కనుక బ్యాటరీకి సరిపోయే విధంగా ఉండే చార్జర్లనే వాడాలి. రాత్రంతా ఫోన్లను చార్జింగ్ పెట్టి నిద్రిస్తారు కొందరు. అలా చేయకూడదు. ఎందుకంటే అలా చేస్తే బ్యాటరీలు పేలేందుకు అవకాశం ఉంటుంది. దీంతోపాటు వాటి లైఫ్ కూడా తగ్గిపోతుంది. బ్యాటరీ పవర్ను ఆప్టిమైజ్ చేసుకోండి అంటూ ప్లే స్టోర్లో మనకు చాలానే బ్యాటరీ యాప్స్ లభిస్తున్నాయి. కానీ వాటిని వాడకూడదు. ఫోన్లో వచ్చిన డిఫాల్ట్ బ్యాటరీ యాప్స్నే వాడాలి.

చాలా మంది ఫోన్లను పూర్తిగా 100 శాతం చార్జింగ్ అయ్యేంత వరకు ఉంచుతారు. అయితే అలా ఉంచాల్సిన పనిలేదు. ఫోన్ను 80 శాతం బ్యాటరీ వరకు చార్జింగ్ చేస్తే చాలు. ఒక వేళ దూర ప్రయాణాలు ఉంటే లేదంటే ఫోన్ను ఎక్కువ సేపు వాడాలి అనుకుంటేనే అలా 100 శాతం చార్జింగ్ పెట్టాలి.

చాలా మంది ఏం చేస్తారంటే స్మార్ట్ఫోన్ బ్యాటరీ పవర్ కొంత శాతం తగ్గిందంటే చాలు, వెంటనే చార్జింగ్ పెట్టేస్తారు. ఆ తరువాత వారు అనుకున్న చార్జింగ్ పూర్తి కాగానే ఫోన్ను కొంత సేపు వాడి మళ్లీ చార్జింగ్ పెడతారు. అయితే అలా చేయకూడదు. చీటికీ మాటికీ ఫోన్ను చార్జింగ్ పెట్టడం వల్ల బ్యాటరీ లైఫ్ తగ్గిపోతుంది. ఎక్కువ రోజులు రాదు. ఫోన్లో బ్యాటరీ కనీసం 20 శాతం ఉంటేనే చార్జింగ్ పెట్టాలి. అంతే తప్ప కొంత తగ్గిందనే నెపంతో ఎక్కువ సార్లు చార్జింగ్ పెట్టరాదు. వోల్టేజ్ సర్జ్, షార్ట్ సర్క్యూట్, ఓవర్ కరెంట్, ఓవర్ చార్జింగ్ వంటి ఫీచర్లతో ఉన్న పవర్ బ్యాంకులను

వినియోగిస్తే స్మార్ట్ఫోన్ బ్యాటరీ లైఫ్ బాగుంటుంది. స్మార్ట్ఫోన్లను చార్జింగ్ పెట్టినప్పుడు అస్సలువాడరాదు. సహజంగానే ఫోన్లు చార్జింగ్ అయ్యే సమయంలో వాటి నుంచి హీట్ వస్తుంటుంది. ఇక అలాంటి స్థితిలో ఫోన్కాల్స్ చేస్తే అప్పుడు హీట్ మరింత ఎక్కువై ఫోన్ పేలేందుకు అవకాశం ఉంటుంది. కనుక అలా చేయరాదు. ఈ సూచనలు పాటిస్తే ఫోన్ బ్యాటరీ ఎక్కువ కాలం వస్తుంది. దీంతోపాటు చార్జింగ్ కూడా సరిగ్గా అవుతుంది. అలాగే ఫోన్ వేగంగా పనిచేస్తుంది. ప్రమాదాలు జరగకుండా ఉంటాయి.

## రష్యాతో రూపాయి వాణిజ్యం..

న్యూఢిల్లీ : రష్యాతో రూపాయి వాణిజ్యాన్ని ప్రోత్సహించేందుకు దేశంలోని అతి పెద్ద బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ)కు అధికారం ఇవ్వాలని భారత ప్రభుత్వం నిర్ణయించిందని ఎగుమతిదార్ల సమాఖ్య ఫియో అధ్యక్షుడు శక్తివేల్ పేర్కొన్నారు. ఈ వ్యవస్థను కార్యరూపంలోకి తీసుకురావడానికి రష్యా కూడా త్వరలోనే తమ బ్యాంక్ పేరును వెల్లడించే అవకాశం ఉందని తెలిపారు. దేశీయ కరెన్సీపై అంతర్జాతీయ ట్రేడింగ్ వర్గాలకు పెరుగుతున్న ఆసక్తిని దృష్టిలో ఉంచుకుని, భారతీయ రూపాయల్లో ఎగుమతి – దిగుమతి లావాదేవీలకు ఏర్పాట్లు చేయాలని బ్యాంకులను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) జులైలోనే ఆదేశించింది. ఉక్రెయిన్పై యుద్ధం ప్రారంభించిన రష్యాపై అమెరికా, ఐరోపా దేశాలు విధించిన ఆంక్షల కారణంగా భారత్–రష్యాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యంలో ఎక్కువ భాగం సెటిల్మెంట్ రూపాయల్లో జరుగుతోంది. వాణిజ్య లావాదేవీల సెటిల్మెంట్ కోసం, సంబంధిత బ్యాంకులకు భాగస్వామ్య వాణిజ్య దేశ బ్యాంకులతో ప్రత్యేక వోస్ట్రో ఖాతాలు అవసరమని ఆర్బీఐ తెలిపింది. ఈ నేపథ్యంలో రష్యాతో వాణిజ్యాన్ని రూపాయల్లో చేసేందుకు వీలుగా ఎస్బీఐ సిద్ధమైందని ఫియో అధ్యక్షుడు శక్తివేల్ తెలిపారు. వాణిజ్య కార్యదర్శి బీవీఆర్ సుబ్రమణ్యం కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించారని వెల్లడించారు.

# మలేరియా వ్యాధి పట్ల అవగాహన..

ప్రాణాంతక వ్యాధి మలేరియా పట్ల ప్రజలలో అవగాహన పెంచడం, చికిత్స చేయడం, నివారించడం గురించి ప్రజలకు అవగాహన కలిగించడం అత్యవసరం. మలేరియా అనే పేరు "మల అరియ" అనే ఇటాలియను పదాల నుండి పుట్టింది. "మల అరియ" అంటే చెడిపోయిన గాలి అని అర్థం. చిత్తడి నేల ఉన్న చోట్ల మలేరియా అధికంగా ఉండటం వలన ఈ జ్వరాన్ని చిత్తడి జ్వరం అని కూడా పిలిచేవారు. సర్ రోనాల్డ్ రాస్ (13 మే, 1857 -16 సెప్టెంబర్, 1932) బ్రిటిష్ వైద్యుడు, శాస్త్రవేత్త. ఆయనకు మలేరియా పారసైట్ జీవితచక్రానికి చెందిన పరిశోధనకు 1902లో వైద్యశాస్త్రంలో నోబెల్ బహుమతి ప్రదానం చేయబడింది. 1897 లో ఒక దోమ యొక్క జీర్ణశయాంతర ప్రేగులలో మలేరియా పరాన్నజీవిని ఆయన కనుగొన్నప్పుడు మలేరియా దోమల ద్వారా వ్యాపిస్తుందని ఋజువు చేసింది. ఈ వ్యాధిని ఎదుర్కొనే పద్ధతికి పునాది వేసింది. భారతీయ వైద్య సేవలో 1881 లో ప్రవేశించి 25 సంవత్సరాలు పనిచేశాడు. తన సేవలోనే అతను సంచలనాత్మక వైద్య ఆవిష్కరణ చేశాడు.

1895 మార్చి 20న ఆయన లండన్ నుండి బయలుదేరి, ఏప్రిల్ 24న సికింద్రాబాదు చేరాడు. కస్టమ్ ఆఫీసులో తన సామాను క్లియర్ కావడానికి ముందే, అతను నేరుగా బొంబాయి సివిల్ హాస్పిటల్ కి వెళ్లి, మలేరియా రోగుల కోసం వెతుకుతూ రక్త నమూనాలు సేకరించడం ప్రారంభించాడు. రాస్ మే 1895 లో దోమల కడుపు లోపల మలేరియా పరాన్నజీవి ప్రారంభ దశలను గమనించి నప్పుడు తన పరిశోధనలో మొదటి ముఖ్యమైన అడుగు వేశాడు. 1896 జూన్లో ఆయనను సికింద్రాబాద్కు బదిలీ చేశారు. రెండు సంవత్సరాల పరిశోధన వైఫల్యం తరువాత, జూలై 1897 లో అతను సేకరించిన లార్వా నుండి 20 వయోజన "గోధుమ" దోమలను సంవర్ధనం చేయగలిగాడు. మలేరియా పరాన్నజీవి జీవిత చక్రాన్ని సర్ రోనాల్డ్ రాస్ అనే శాస్త్రవేత్త సికింద్రాబాదు నగరంలో పరిశోధన చేస్తున్నప్పుడు 1897 ఆగస్టు 20న కనుగొన్నారు. తద్వారా ఆయనకు 1902లో నోబెల్ బహుమతి లభించింది. రోనాల్డ్రాస్.. మలేరియా పరాన్న జీవికి ప్లాస్మోడియం అని పేరు పెట్టారు. రొనాల్డ్ రాస్ భారతదేశం లోని ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని అల్మోరాలో జన్మించాడు. ప్రస్తుతం "మినిస్టర్స్ రోడ్"గా పిలిచే రహదారిని 2000 సంవత్సరం వరకు "సర్ రోనాల్డ్ రాస్ రోడ్" అనేవారు.

మలేరియా ప్లాస్మోడియం అనే పరాన్నజీవి వలన కలుగుతుంది. మనుషుల్లో ఆడ అనోఫిలస్ దోమ ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది. పరాన్నజీవిని కలిగివున్న దోమ మనుషులను కరిచినపుడు అవి మనుషులతో చేరి వారి కాలేయంలో విభజన చెంది తదనంతరం ఎర్ర రక్తకణాలను నాశనం చేస్తాయి. ప్రపంచంలో ఏటా 500 మిలియన్ల జనాభా మలేరియా జ్వరాల బారిన పడి వారిలో 2.7 మిలియన్ల మంది మరణిస్తున్నట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ప్లాస్మోడియం" అనే ప్రొటోజోవా పరాన్నజీవి మలేరియా వ్యాధి కారకము. ప్రోటోజోవాలు ఏకకణజీవులు. వీటి నిర్మాణము బ్యాక్టీరియా కంటే క్లిష్టమైనది. బ్యాక్టీరియా చాలా సులువయిన నిర్మాణము కలిగి ఉంటాయి. వివిధ ప్లాస్మోడియం స్పీసీస్లు మనుషులలో వివిధ రకాల మలేరియాలను కలుగజేస్తాయి. అందులో ...ప్లాస్మోడియం ఫాల్సిపారం, ప్లాస్మోడియం వైవాక్స్, ప్లాస్మోడియం మలేరియై, ప్లాస్మోడియం ఒవేల్, ప్లాస్మోడియం సెమీ ఒవేల్, ప్లాస్మోడియం నోవెస్లి ముఖ్యమైనవి. దోమ మనుషులను కరిచినపుడు అవి మనుషులతో చేరి వారి కాలేయంలో విభజన చెంది తదనంతరం ఎర్ర రక్తకణాలను నాశనం చేస్తాయి. ఎర్ర రక్తకణాలలో చేరిన 48 నుండి 72 గంటలలో ఈ పరాన్నజీవులు విభజన చెంది చిట్లిపోతాయి.దీనివలన ఫ్లూ, వణుకుతో కూడిన జ్వరం, అసాధారణ రక్తస్రావం, దీర్ఘ శ్వాస, రక్తలేమి చిహ్నాలు మరియు స్పృహ కోల్పోవడం జరుగుతుంది.

చలి జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పి, ఛాతిలో నొప్పిగా ఉండటం, దగ్గు, చెమటలు పట్టడం, వాంతులు, విరేచనాలు, నీరసంగా ఉండటం, ఆయాసం మొదలైనవి మలేరియా లక్షణాలు. ప్రారంభ దశలోనే ఈ వ్యాధిని గుర్తించడం వల్ల మెరుగైన చికిత్స అందించవచ్చు. దోమకాటుకు గురైన ఏడు నుంచి 18 రోజుల మధ్య ఈ లక్షణాలు కనిపిస్తాయి. రక్త నమూనాలను సేకరించి మైక్రోస్కోపిక్ ల్యాబోరేటరీ టెస్టులు లేదా ఆర్డీటీ టెస్టుల ద్వారా మలేరియా వ్యాధిని నిర్ధారిస్తారు.

1946నుండి మలేరియా అదుపు చేయడానికి డి.డి.టి వినియోగం మొదలయ్యింది. 1953లో 7 కోట్ల పైగా ప్రజలు మలేరియా బారిన పడ్డారు. 8 లక్షల వరకు మరణాలు అందువలన సంభవించాయి. అప్పుడు 1958లో జాతీయ మలేరియా నిర్మూలన కార్యక్రమం ప్రారంభించారు. డాక్టర్లు రక్తపరీక్ష చేసి మలేరియా అని నిర్ధారిస్తారు. వ్యాధిగ్రస్తుని నుండి సేకరించిన రక్తం బొట్టును ఒక సన్నటి గాజు పలకపై ఉంచి, దానిపై గీంసా ద్రావకం వేస్తారు. దీనివలన డాక్టర్లు సూక్ష్మదర్శిని (మైక్రోస్కోపు) కింద మలేరియా జీవులను చూడ గలుగుతారు. మలేరియా బారిన పడిన తర్వాత చికిత్స తీసుకోవడం కంటే.. వ్యాధి సోకకుండా జాగ్రత్త వహించడం మేలు. దోమలు ఉండకుండా చూసుకోవాలి. ఇందుకోసం పరిసరాలను పరిశుభ్రంగా, పొడిగా ఉంచుకోవాలి. మస్కిటో రిపెల్లెంట్స్ క్రీములు, స్ప్రేలు వాడటం ఉపకరిస్తుంది. ఘాటైన వాసనలను వెదజల్లే మొక్కలు, పుష్పాలను దోమలు ఇష్టపడవు. కాబట్టి బంతి రోస్మేరీ, పుదీనా మొక్కలను ఇంటి పరిసరాల్లో పెంచడం వల్ల దోమలు రాకుండా ఉంటాయి.

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, ఎక్కువగా ద్రవాహారం తీసుకోవడం ముఖ్యం. తద్వారా రోగ నిరోధక వ్యవస్థ బలోపేతమై, రోగాల బారిన పడకుండా ఉంటాం. వీధుల్లో అమ్మే అపరిశుభ్ర ఆహారం తీసుకోవడం మానేయాలి.అధిక ప్రోటీన్లు ఉన్న పాలు పెరుగు, మజ్జిగ మలేరియావ్యాధి ఉన్నవారు కణజాలాన్ని అధికంగా కోల్పోవడం వలన మలేరియా ఉన్నవారు తమ ఆహార ప్రణాళికలో ప్రొటీన్లను చేర్చుకోవాలి. అధిక ప్రోటీన్ మరియు అధిక చెక్కెరలు ఉన్న ఆహార పదార్థాలు కణజాల నిర్మాణానికి దోహద పడతాయి. అధిక ప్రొటీన్లు ఉన్న పాలు, పెరుగు, మజ్జిగ, చేపలు, లస్సీ, చికెన్ సూప్,

గుడ్లు మొదలైనవి తీసుకోవాలి. ఎలాక్ట్రోలైట్స్ మరియు నీటిని కోల్పోవడం మలేరియా వ్యాధి ఉన్నవారిలో సర్వ సామాన్యం. కనుక పండ్ల రసాలు, సూపులు, గంజి, కొబ్బరి నీరు, పప్పు నీరు మొదలైనవి తీసుకోవడం శ్రేయస్కరం. బీట్ రూట్, క్యారెట్, బొప్పాయి, నిమ్మ జాతి పండ్ల విటమిన్ ఎ, విటమిన్ సి సమృద్ధిగా కలిగిన బీట్ రూట్, క్యారెట్, బొప్పాయి, నిమ్మ జాతి పండ్లయిన నారింజ, బత్తాయి, ద్రాక్ష, అనాసపనస, నిమ్మ మొదలైన ఆహార పదార్థాలతో పాటు బి- కాంప్లెక్స్ విటమిన్లు తీసుకుంటే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది.

# ఓజోన్ పొర బలపడితే మనుగడ..

పర్యావరణంలోని స్ట్రాటోవరణంలో (15–35 కిమీ దూరాన) సహజ రసాయన ప్రక్రియల్లో ఏర్పడిన ఓజోన్ పొర గొడుగులా పని చేస్తూ, సూర్యకాంతిలోని ప్రమాదకర అతినీలలోహిత కిరణాలను శోషణం చేసుకొని ప్రాణులకు ప్రయోజనకరమైన సూర్యరశ్మిని భూఉపరితలంపై పడేలా పనిచేయడంతో మానవాళితో పాటు సకల జీవకోటి కూడా పరిరక్షించబడుటకు సదవకాశం లభించింది. ఆధునిక శాస్త్రసాంకేతిక ప్రగతి పరుగుల్లో మునిగి తేలుతున్న నవ్య మానవాళి స్వల్పకాలిక ప్రయోజనాల వలలో చిక్కి అనాలోచితంగా/ స్వార్థపూరితంగా చేపట్టిన కార్యాలతో ఓజోన్ పొర క్రమంగా తరుగుతున్నట్లు 1970ల్లోనే శాస్త్రజ్ఞులు గమనించారు. ఓజోన్ పొర తరిగితే ప్రాణికోటి ఆరోగ్యకర మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని తెలుసుకోవాలి. సూర్యరశ్మి లేకుండా జీవరాసుల మనుగడ ఉండదు. కాని సూర్యకాంతిలోని అతినీలలోహిత కిరణాలు భూమిని చేరితే వృక్షజంతు జీవులు పలు తీవ్ర అనారోగ్యాల బారినపడి మనుగడ సాగించడం కష్టం అవుతుంది. త్రిపరమాణుక ఆక్సీజన్ అణువును (03) ఓజోన్ అంటాం.

ద్విపరమాణుక ఆక్సీజన్ అణువు (02) ప్రాణవాయువుగా ఉపయోగపడుతున్నది. నవజాత ఆక్సీజన్ పరమాణువుకు (0) స్వయం ప్రతిపత్తి, మనుగడ ఉండదని తెలుసుకోవాలి. ద్విపరమాణుక ఆక్సీజన్ (02), త్రిపరమాణుక ఓజోన్ (03)లను విభిన్న ఆక్సీజన్ రూపాంతరాలుగా గుర్తించాలి. ఓజోన్ పొర పలుచబడటానికి దాదాపు 100కు పైగా మానవ నిర్మిత రసాయనాలు కారణమని నిపుణులు తేల్చారు. కార్బన్ పరమాణువులతో ఫ్లోరిన్, క్లోరిన్, బ్రోమిన్, ఐయోడిన్ పరమాణువులు కలిసినపుడు ఏర్పడే రసాయనాలను హాలో కార్బన్స్ అంటాం. హాలో కార్బన్లకు ఓజోన్ పొరను తగ్గించే ధర్మం ఉంటుంది. మీథైల్ బ్రోమైడ్, మీథైల్ క్లోరోఫామ్, కార్బన్ టెట్రాక్లోరైడ్, హాలోన్స్, క్లోరోఫ్లోరో కార్బన్లు (సియఫ్సిలు), హైడ్రోక్లోరోఫ్లోరోకార్బన్లు (హెచ్సియఫ్సిలు) మొదలగు పలు మ్యాన్–మేడ్ రసాయనాల వల్ల ఓజోన్ పొరకు ప్రమాదం ఏర్పడుతున్నది. రిఫ్రజిరేషన్, ఏయిర్ కండీషనర్లు, ద్రావణులు, ప్రొపెల్లెంట్స్, ఫోమ్–బ్లోయింగ్ ఏజంట్ల తయారీలో వాడబడే రసాయనాలతో ఓజోన్ పొర పలుచబడటంతో పాటు కొన్ని ప్రాంతాల్లో చిల్లులు (ఓజోన్ హోల్) పడ్డట్లు గమనించారు. ఓజోన్ పొర పలుచబడినపుడు అతినీలలోహిత కిరణాలు భూమిపై చేరి మానవాళికే కాకుండా జంతువులకు చర్మ కాన్సర్, కాటరాక్ట్ లాంటి పలు అనారోగ్యాలు కలుగుతాయి. ఈ ప్రమాదకర కిరణాలు హరిత క్షేత్రాలపై పడినపుడు పంటలకు హాని, పర్యావరణానికి ప్రమాదం ఏర్పడుతుంది.

ఓజోన్ పొర పరిరక్షణకు అంతర్జాతీయ సమాజం నడుం బిగించాలనే సదుద్దేశంతో 22 మార్చి 1985న 28 దేశాలు 'వియన్నా కన్వెన్షన్' తీర్మానంపై సంతకాలు చేశారు. వియన్నా కన్వెన్షన్ పునాదిగా చేసుకొని 16 సెప్టెంబర్ 1987న ఓజోన్ పొరకు ప్రమాదకరంగా మారిన రసాయనాల ఉత్పత్తిని ప్రణాళికాబద్ధంగా, దశల వారీగా తగ్గించడానికి అంగీకరించిన ప్రపంచదేశాలు 'మాన్ట్రేయిల్ ప్రోటోకాల్'ను ఏకగ్రీవంగా ఆమోదించారు. అంతర్జాతీయ ఒప్పందం ప్రకారం అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలు ఓజోన్ పొరకు కారణమైన ప్రమాదకర రసాయనాల వాడకాన్ని క్రమంగా తగ్గించడం ప్రారంభించారు. ఓజోన్ పొర మనుగడకు అత్యంత ప్రమాదకరంగా మారిన సియఫ్సిలు, హాలోన్స్ తయారీ, వాడకాన్ని తొలి దశలో తగ్గించుటకు చర్యలు తీసుకుంటున్నారు. రెండవ దశలో హెచ్సియఫ్సిల వాడకాన్ని తగ్గించడానికి 1992లో నిర్ణయం తీసుకున్నారు. ఓజోన్ గొడుగుకు ప్రమాదకరంగా మారిన రసాయనాలను అభివృద్ధి చెందిన దేశాలు 2030 వరకు, అభివృద్ధి చెందుతున్న దేశాలు 2040 వరకు పూర్తిగా తగ్గించాలనే లక్ష్యం ఏర్పాటు చేశారు. ఈ దిశలో మాన్ట్రేయిల్ ప్రోటోకాల్ ప్రగతిని అధ్యయనం చేసి, హెచ్సియఫ్సిలను తగ్గించాలనే గట్టి సంకల్పాన్ని వ్యక్తం చేశారు. 15 అక్టోబర్ 2016న కిగాలీ, ర్వండాలో జరిగిన సమావేశంలో హెచ్యఫ్సిలను తగ్గించాలనిఏకగ్రీవంగ అంగీకరించారు. మాన్ట్రేయిల్ ఒప్పందం జరిగి మూడున్నర దశాబ్దాలు అవుతున్న వేళ ఓజోన్ పొర పరిరక్షణకు మరింత పట్టుదలతో చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఈ అంతర్జాతీయ ఒప్పందాలతో 99 శాతం ప్రమాదకర రసాయనాల ఉత్పత్తిని కట్టడి చేయగలగడం హర్షదాయకం. ఇలాగే దేశాలన్నీ కఠిన చర్యలు తీసుకున్నపుడు తరిగిన ఓజోన్ పొర తిరిగి ఏర్పడడం, జీవుల ప్రశాంత మనుగడకు బాటలు పడతాయి. ఓజోన్ పొర పరిరక్షణకు అంతర్జాతీయ సమాజం నడుబించాలని పిలుపునిచ్చిన మాన్ట్రేయల్ ప్రోటోకాల్ 16 సెప్టెంబర్ 1987న తీర్మానించింది. ఈ చారిత్రక నిర్ణయానికి గుర్తుగా 1994లో ఐరాస నిర్ణయం ఆధారంగా ప్రతి ఏట 16 సెప్టెంబర్న ప్రపంచ దేశాలు 'అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినం' పాటించడం ప్రారంభించారు. 'ఓజోన్తోనే జీవితం : 35 ఏండ్ల ఓజోన్ పొర పరిరక్షణ (ఓజోన్ ఫర్ లైఫ్ : 35 ఇయర్స్ ఆఫ్ ఓజోన్ లేయర్ ప్రొటెక్షన్)' నినాదంతో ప్రపంచ దేశాలు ఓజోన్ పొరను పరిరక్షించాల్సిందే. అత్యంత తెలివైన మానవుడు తన గోతిని తానే తవ్వుకోవద్దని, బతికితేనే ప్రగతి అని మరిచి పోవడం, మన నిర్లక్ష్యమే మన మనుగడను ప్రశ్నార్థకం చేస్తుందని గుణపాఠం తెచ్చుకోవాలి. ఎవరు నిలబడిన కొమ్మను వారే నరుక్కోవడం ఆత్మహత్యాసదృశం అవుతుంది. ఓజోన్ పొరను రక్షించుకుంటూ, మనం బతుకుతూ సకల ప్రాణికోటికి జీవితాన్ని ప్రసాదిద్దాం, పర్యావరణానికి పట్టం కడదాం.

## రెండంకెల స్థాయిలోనే టోకు ద్రవ్యోల్బణం

న్యూఢిల్లీ : దేశంలో అధిక ధరలు కొనసాగుతూనే ఉన్నాయి. వరుసగా 17వ మాసంలోనూ టోకు ద్రవ్యోల్బణం సూచీ (డబ్ల్యుపిఐ) రెండంకెల స్థాయిలోనే నమోదయ్యింది. అహార పదార్థాల ధరలు ఎగిసిపడటంతో ప్రస్తుత ఏడాది ఆగస్టులో డబ్ల్యుపిఐ 12.41 శాతంగా చోటు చేసుకుంది. ఇంతక్రితం నెలలో ఇది 13.93 శాతంగా నమోదయ్యింది. గతేడాది ఆగస్టులో 11.64 శాతంగా ఉంది. గడిచిన నెలలో ఆహార పదార్థాల ద్రవ్యోల్బణం జూన్లో 10.77 శాతం ఉండగా.. ఆగస్టులో 12.37 శాతానికి ఎగిసింది. క్రితం ఆగస్టులో కూరగాయల ధరలు 22.37 శాతం పెరిగాయి. ఇంధనం, విద్యుత్తు విభాగాల ద్రవ్యోల్బణం 33.67 శాతంగా చోటు చేసుకుంది. గడిచిన ఆగస్టులో వినియోగదారుల ద్రవ్యోల్బణం సూచీ (సిపిఐ) 7 శాతానికి పెరిగింది. హెచ్చు ధరలను అరికట్టడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బిఐ) ఇటీవల మూడు సార్లు వడ్డీ రేట్లను పెంచింది. ఆయినా ధరలు తగ్గుముఖం పట్టకపోవడం ఆందోళనకరం.

# తడి పొడి.. కానరాదేమి



వైరా, :గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం సెగ్రిగేషన్ షెడ్లు నిర్మించింది. పారిశుద్ధ్యంతో పాటు పంచాయతీలకు ఆదాయం కల్పించాలనే ఉద్దేశంతో ప్రారంభించిన ఈ విధానం ఆచరణలో సక్రమంగా అమలు కావడం లేదు. ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి దాన్ని షెడ్లకు తరలించి అక్కడ సేంద్రియ ఎరువును తయారు చేయాలి. సేకరించిన దాన్ని కాల్చివేస్తున్నారే తప్ప సేంద్రియ ఎరువుగా మార్చటం లేదు. దీంతో పర్యావరణం దెబ్బతింటోంది. రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన షెడ్లు నిర్వహణ లేక అస్తవ్యస్తంగా మారాయి. ఉభయ జిల్లాల్లో ప్రతి పంచాయతీకి డంపింగ్ యార్డు, అందులో సెగ్రిగేషన్ షెడ్డు ఏర్పాటు చేశారు. అక్కడకు చెత్తను తరలించడం కోసం పంచాయతీలకు ట్రాక్టర్లను అందించి పారిశుద్ధ్య కార్మికులను నియమించారు. ఒక్కో షెడ్డుకు రూ. 2.5 లక్షలు వెచ్చించారు. ట్రాక్టర్ గ్రామంలోని వీధుల్లో తిరుగుతూ చెత్తను సేకరించి డంపింగ్ కేంద్రాలకు చేర్చాలి. అక్కడ తడి, పొడి చెత్తను వేరుచేయాల్సి ఉండగా అది జరగడం లేదు. కంపోస్టు షెడ్లలో తడి చెత్తను సేంద్రియ ఎరువుగా తయారుచేయాలి. ఇది జరగకపోగా, డంపింగ్ యార్డులన్నీ నిర్వహణ లేక చెత్తతో, మొక్కలతో అస్తవ్యస్తంగా ఉన్నాయి. తడి, పొడి చెత్తను గుట్టలుగా వేసి నిప్పు పెడుతున్నారు. అది ప్రతిరోజు కాలుస్తూ ఉండటంతో చుట్టుపక్కల ప్రాంతాలు పొగమయమవుతున్నాయి. కొన్ని పంచాయతీల్లో చెత్తను సేకరిస్తున్నట్టు లెక్కలు చూపిస్తున్నారు. పారిశుద్ధ్య కార్మికులు ఇంటింటా తిరుగుతున్న సమయంలో తడి, పొడి చెత్తను ఒక డబ్బాలోనే వేసి ఇస్తున్నారు. వాస్తవానికి ఇక్కడే రెండు చెత్తలను విడిగా తీసుకెళ్లి సేంద్రియ ఎరువు తయారయ్యే చెత్తను సెగ్రిగేషన్ అరల్లో వేయాలి. చెత్తను వేరుచేసి ఎరువు తయారు చేయాలంటే 45 రోజులు పడుతుంది. సేంద్రియ ఎరువు తయారీకి వానపాములను కొనుగోలు చేసి హడావిడి చేశారు. ప్రక్రియ సక్రమంగా చేయకపోవడంతో వానపాములన్నీ చనిపోయాయి. ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో చాలా పంచాయతీలో కిలో ఎరువు కూడా ఇంతవరకు తీయలేకపోయారు. దాన్ని కప్పిపుచ్చటం కోసం బయట సేంద్రియ ఎరువును కొనుగోలు చేసి దాన్నే అధికారులకు చూపిస్తున్నారు. సేంద్రియ తయారీ సక్రమంగా సాగాలంటే కార్మికులకు ప్రతిరోజు పని ఉంటుంది. చెత్త సేకరణ తరవాత ఇతర పనుల్లో వారు పాల్గొనడంతో తడి, పొడి ప్రక్రియ నిలిచిపోయింది.

# రిమ్స్ సూపర్ స్పెషాలిటీలో మెరుగైన వైద్యం


ఆదిలాబాద్, : రాష్ట్ర ప్రభుత్వం వైద్యరంగానికి పెద్దపీట వేస్తున్నది. నిరుపేదలకు మెరుగైన వైద్యమందించి భరోసానిస్తున్నది. ఉమ్మడి రాష్ట్రంలో సర్కారు వైద్యం ప్రజలకు అందని ద్రాక్షగానే ఉండేది. అప్పటి ప్రభుత్వాల నిర్లక్ష్యంతో ఆదిలాబాద్ జిల్లాలో వ్యాధుల ప్రభావం ఎక్కువగా ఉండేది. సీజనల్ వ్యాధులు విజృంభించి పల్లె ప్రజలు మంచాన పడాల్సి వచ్చేది. ఏజెన్సీ ప్రాంతాల్లోనైతే వైద్యసేవలు అందక అనేక మరణాలు సంభవించేవి. తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ సర్కారు మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం నాణ్యమైన వైద్యమందిస్తున్నది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో అన్ని రకాల వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం 3.4 ఎకరాల విస్తీర్ణంలో రూ. 150 కోట్లతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను నిర్మించింది. ఇందులో రూ.80 కోట్లు భవనాలకు, రూ. 70 కోట్లు వైద్య పరికరాలు, ఇతర అవసరాల కోసం వెచ్చించింది. ఈ స్పెషాలిటీలో వివిధ వ్యాధులకు సంబంధించి 250 పడకలు అందుబా టులో ఉంటాయి. ఈ దవాఖానను మార్చి 3న రాష్ట్ర, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. సూపర్ స్పెషాలిటీలో వివిధ విభాగాల్లో వైద్య నిపుణులు సేవలు అందిస్తున్నారు. కార్డియాలజీ, న్యూరోలాజీ, యూరాలోజీ, అంకాలజీ, పీడియాట్రిక్ సర్జరీ ఓపీ వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయి. వివిధ వ్యాధులకు సంబంధించిన వ్యాధి నిర్ధారణ పరీక్షలను ఆధునిక యంత్రాల ద్వారా పేదలకు ఉచితంగా చేస్తున్నారు. వైద్యం కోసం వచ్చిన వారికి దవాఖానలో ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నారు. వీటితో పాటు రేడియాలజీ విభాగంలో సిటీస్కాన్, ఎక్స్‌రే, డిజిటల్ ఎక్స్‌రే, ఈసీజీ. టూడీఈకో, అల్ట్రాసౌండ్‌లాంటి సౌకర్యాలు వస్తాయి. ప్రభుత్వం ఇటీవల



ఈ దవాఖానకు రూ.11.65 కోట్లు విలువ చేసే ఎంఆర్ఐ మిషన్‌ను సైతం మంజూరు చేసింది. గతంలో జిల్లావాసులకు చిన్నపాటి ఆరోగ్య సమస్యలు వచ్చినా కరీంనగర్, నిజామాబాద్, హైదరాబాద్, మహారాష్ట్ర లోని నాగ్‌పూర్, యావత్‌మల్, వరదాలాంటి ప్రాంతాలకు వెళ్లి వైద్యం పొందేవారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు ప్రతి నె లా పరీక్షల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వ స్తుండేది. వైద్యం, ప్రయాణం కోసం వే లాది రూపాయలు ఖర్చు చేయాల్సి వచ్చేది.
రిమ్స్ సూ పర్ స్పెషాలిటీలో వివిధ రకాల వైద్యసేవలు అందుబా టులోకి రావడంతో రోగులకు ఇబ్బందులు త ప్పాయి. వివిధ వ్యాధులకు వైద్య నిపుణుల పర్యవేక్షణలో వేలాది రూపాయాలు విలువ చేసే చికిత్సలు ఉచితంగా నిర్వహిస్తున్నారు. ఆధునిక యంత్రాల ద్వారా వ్యాధినిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు. రిమ్స్‌లో ఆర్థోపిడిక్ విభాగం ఆ ధ్వర్యంలో మోకాలి శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. బ్లడ్‌బ్యాంక్ రక్తదాన శిబిరాలు నిర్వహించి రాష్ట్రంలో ఎక్కువ యూనిట్లను సేకరించి ప్రభుత్వ అవార్డును కూడా సాధించింది. ఈ దవాఖానలో సాధారణ ప్రసవాలు ఎక్కువగా జరుగుతున్నాయి.

# డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

ఖానాపూర్: ఖానాపూర్ మున్సిపాలిటీ రూపురేఖలు పూర్తిగా మారిపో తున్నాయి. ప్రజల అవసరాలకు అనుగుణంగా అన్ని వసతులు కల్పిస్తూ అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నది. ఖానాపూర్‌లో ప్రస్తుతం అండర్ డ్రైనేజీ నిర్మిస్తుండడంతో మురుగు సమస్య నుంచి ప్రజలకు మోక్షం లభించినట్లయ్యింది. వానకాలంలో కొద్దిపాటి వర్షానికి డ్రైనేజీలు నిండి వరద రోడ్లపైకి వచ్చేది. ప్రజలు నడవడానికీ కష్టంగా ఉండేది. డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఎమ్మెల్యే రేఖానాయక్ రూ. 16 కోట్లు మంజూరు చేయించారు. ఈ నిధులతో మున్సిపాలిటీలోని పలు అభివృద్ధి పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. సాయిబాబా ఆలయం నుంచి తెలంగాణ చౌరస్తా మీదుగా ఇంద్రానగర్ వరకు రోడ్డు వెడల్పుతో పాటు అండర్ డ్రైనేజీ పనులు కొనసాగుతున్నాయి. పనుల్లో నాణ్యత లోపాలు లేకుండా మున్సిపల్ చైర్మన్ రాజేందర్ అధికారులతో ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. అభివృద్ధి పనులతో ఖానాపూర్‌ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. అభివృద్ధి పనులకు పట్టణ ప్రజలు, వ్యాపారులు సహకరించాలని మున్సిపల్ అధికారులు కోరుతున్నారు. ఇప్పటికే సెంట్రల్ లైటింగ్, డివైడర్ పనులు తుదిదశకు చేరుకున్నాయి. సెంట్రల్ లైటింగ్‌తో ఖానాపూర్ పట్టణం జిగేల్‌మంటున్నది. పనులు పూర్తయితే రానున్న రోజుల్లో రోడ్లపై వర్షపు నీరు నిల్వకుండా సాఫీగా వెళ్లిపోయి శాశ్వత పరిష్కారం లభిస్తుందని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులతో ఖానాపూర్ మున్సిపాలిటీలో వసతులు మెరుగుపడుతున్నాయి. మున్సిపాలిటీలో సెంట్రల్ లైటింగ్, డివైడర్ పనులతో పాటు అండర్ డ్రైనేజీ నిర్మాణంతో పట్టణానికి కొత్త శోభ



వచ్చింది. ఖానాపూర్ మున్సిపాలిటీగా ఏర్పడ్డాక అభివృద్ధి పనులు కొనసాగుతుండడంతో సుందరగా కనిపిస్తున్నది. పట్టణ ప్రజలకు అవసరమయ్యే మౌళిక వసతులను సకాలంలో పూర్తి చేయడంతో ఇబ్బందులు తొలగనున్నాయి. రోడ్డు వెడల్పు, డ్రైనేజీ పనులు కొనసాగుతుండడంతో రోడ్లపై వరద నిల్వకుండా ఉండి ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని ఆశిస్తున్నాం. ప్రమాదాలకు ఆస్కారం ఉండదు. డ్రైనేజీ నిర్మాణ పనులను నిత్యం పరిశీలిస్తు న్నాం. ఎమ్మెల్యే సహకారంతో ఖానాపూర్ మున్సిపాలిటీలోని సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తున్నాం. కొత్తగా మున్సిపాలిటీ ఏర్పడడంతో ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నాం. పట్టణ ప్రగతి కార్యక్రమంతో మున్సిపాలిటీలోని వార్డులు అభివృద్ధి చెందాయి. భవిష్యత్‌లో సమస్యలు తలెత్తకుండా ప్రధాన రహదారికి ఇరువైపులా అండర్ డ్రైనేజీ నిర్మిస్తున్నాం. ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడానికి పాలకవర్గం కృషి చేస్తున్నది.

# బొగ్గు వెలికితీతలో సింగరేణి వెనుకంజ

గోదావరిఖని: సింగరేణి వార్షిక లక్ష్య సాధనకు మరో మూడు నెలలు ఉంది. ఇప్పటి వరకు 47.22 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించినా సింగరేణి రానున్న రోజుల్లో 22.78 మిలియన్ టన్నుల బొగ్గును వెలికి తీయాలి. ఈ ఆర్థిక సంవత్సరం 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా నిర్దేశించుకుంది. మూడో త్రైమాసికం వరకు 52.99 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాల్సిన సింగరేణి 47.22 మిలియన్



టన్నులబొగ్గు ఉత్పత్తి మాత్రమే తీయగా 5.77 మిలియన్ టన్నుల వెనకం జలో ఉంది. సింగరేణి వ్యాప్తంగా మూడో త్రైమాసికం నాటికి మూడు డివిజన్‌లు మాత్రమే వంద శాతం బొగ్గు ఉత్పత్తి పూర్తి చేశాయి. మిగతా డివిజన్‌లలో ఆశించిన స్థాయిలో ఉత్పత్తి రాకపోవడంతో నిర్దేశిత లక్ష్యానికి చేరుకోలేకపోయింది. ఇప్పటి వరకు మణుగూరు, ఆర్జీ–1,2 డివిజన్‌లు మాత్రమే మూడో త్రైమాసికం నాటికి వంద శాతం బొగ్గు ఉత్పత్తి చేశాయి. రానున్న మూడు నెలల్లో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు చేరుకోవాలం టే రోజుకు 2.3లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలి. సరిగ్గా వంద రోజుల సమయంలో మిగిలిన బొగ్గు ఉత్పత్తిని అధిగమించేం దుకు చర్యలు తీసుకోవాలి. అంటే రోజుకు 2.3 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేపట్టాలి.

# గొర్రెల పరిశోధనా స్థానం వృద్ధిపై ఆశలు

మహబూబ్‌నగర్, : మహబూబ్‌న గర్‌లోని గొర్రెల పరిశోధనా స్థానం అభివృద్ధిపై ఆశలు రేకెత్తుతున్నాయి. దేశవాళీ దక్కన్‌జాతి (నల్లజాతి) గొర్రెల అభివృద్ధి కోసం ఏడు దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన ఈ కేంద్రం క్రమేపీ ఆదరణ కోల్పో తున్న నేపథ్యంలో దీనిపై ప్రభుత్వం దృష్టి సారించాలనే సూచనలు వస్తున్నాయి. ప్రధానంగా తెలంగాణ ప్రభుత్వం నూతనంగా నిర్మించతలపెడుతోన్న ఆధునిక గొర్రెల పరిశోధనా కేంద్రంగా దీన్ని మార్చి ఇక్కడే ఆధునిక వనరులు, సదుపాయాలు కల్పించాలనే డిమాండ్ వెలువడుతోంది. కేంద్రం భూములను వేర్వేరు సంస్థలకు కేటాయిస్తూ రావడంతో ఈ కేంద్రం కుంచించుకుపోవడం, దీన్ని తరలిస్తారనే ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో ఇటీవల స్థానిక గొల్ల, కురుమలు, యాదవ సంఘాల జేఏసీ నిరసనలకు దిగింది. దాంతో కేంద్రాన్ని తరలించే ప్రసక్తేలేదని, ఇక్కడే కొనసాగిస్తామని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో కేంద్రం అభివృద్ధికి కార్యాచరణ చేపట్టాలని కోరుతున్నారు. తద్వారా నాణ్యమైన అధిక మాంసాన్నిచ్చే దేశవాళీ గొర్రెల ఉత్పత్తికి, ఉన్ని ఉత్పత్తికి తోడ్పాటును ఇచ్చినట్లవుతుంది. దాంతో పాటు ఉమ్మడి జిల్లాలోని మెట్ట ప్రాంతాల జీవాల పెంపకందారులకు నాణ్యమైన గొర్రె పొట్టేళ్లను అందించి మెరుగైన జీవనోపాధి కల్పించాలని సూచనలు వస్తున్నాయి. ప్రాభవం కోల్పోయిన కేంద్రం: తెలంగాణకు చెందిన దేశవాళీ దక్కన్ గొర్రెల జాతి వృద్ధికి అవసరమైన పరిశోధనలు చేసేందుకు 1952లో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం సమీపంలోని బండమీదపల్లి వద్ద గొర్రెల పరిశోధనా కేంద్రాన్ని రాష్ట్ర పశుసంవర్థక శాఖ ఏర్పాటు చేసింది. అప్పట్లో ఈ కేంద్రానికి ఇక్కడ 270 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. 1993లో దీన్ని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి, 2000లో తిరుపతిలోని శ్రీవెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయానికి అనుసంధానం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ఈ కేంద్రం పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోకి వచ్చింది. ఈ కేంద్రాన్ని ఎప్పటికప్పుడు ఆయా శాఖలు, సంస్థలకు మార్చడం, విధానాలు మారడం, గొర్రెల పరిశోధనలపై ప్రభుత్వాలు సీరియస్‌గా తీసుకోకపోవడం వంటి కారణాలతో ఈ కేంద్రం కూడా క్రమేపీ ప్రాభవం కోల్పోతూ వచ్చింది. తాజాగా తెలంగాణ ప్రభుత్వం కుల వృత్తులకు పూర్వ వైభవం తెచ్చే ఉద్దేశంతో సబ్సిడీపై గొర్రెలను పెంపకందారులకు ఇస్తోంది. ఈ నేపథ్యంలో అధిక మాంసం ఉత్పత్తికి అవసరమైన మేలు రకం గొర్రెల



ఉత్పత్తిపై పరిశోధకులు దృష్టిసారించాలని సీఎం కేసీఆర్ స్వయంగా ఆదేశించిన నేపథ్యంలో ఈ కేంద్రానికి మళ్లీ పూర్వవైభవం వస్తుందనే ఆశ స్థానికుల్లో కనిపిస్తోంది. అయితే వేరే ప్రాంతాల్లో నూతన కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ఉత్సాహం చూపుతోన్న ప్రభుత్వం ఇప్పటికే ఈ కేంద్రం ఉన్న చోట ఆధునిక వసతులు కల్పించి, దాన్ని వృద్ధిలోకి తెచ్చే యోచన చేయకపోవడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. కుంచించుకుపోయిన పరిశోధనా స్థానం: ప్రభుత్వ ఆదరణ లేక పరిశోధనా స్థానం క్రమేపీ కుంచించుకుపోయింది. తొలుత 270 ఎకరాల్లో ప్రారంభమైంది. ఇక్కడే పరిశోధనా కేంద్రం, పాలిటెక్నిక్ కాలేజీ సైతం ఏర్పాటయ్యాయి. కేంద్రానికి అవసరమైన భవనాలు, ల్యాబరేటరీలు, షెడ్లు, పశుగ్రాస పెంపకానికి అనుగుణంగా ఈస్థలాన్ని విభజించారు. సరిహద్దులు నిర్ణయించకపోవడంతో చుట్టుపక్కల కొంతభూమి ఆక్రమణలకు సైతం లోనయింది. వేర్వేరు సందర్భాల్లో ఇక్కడి భూమిని వేర్వేరు సంస్థలకు కేటాయిస్తూ వచ్చారు. పాలమూరు యూనివర్సిటీ ఏర్పాటు సమయంలో 170 ఎకరాల పైచిలుకు భూమిని వర్సిటీకి కేటాయించారు. బైపాస్‌రోడ్డు నిర్మాణ సమయంలో కొంత భూమి పోతుందని అలైన్‌మెంట్‌లో రూపొందించారు. తాజాగా కోర్టు భవనాల నిర్మాణాలకు 11 ఎకరాల వరకు కేటాయించారు. ఈ నేపథ్యంలో ఇక్కడ ప్రస్తుతం 30 ఎకరాలకు లోబడే భూమి ఉంటుందని, పరిశోధనా కేంద్రానికి, కేంద్రంలో పెంచే గొర్రెల కోసం పశుగ్రాసానికి, పాలిటెక్నిక్ కాలేజీకి, అవసరమైన నిర్మాణాలకు ఈ స్థలం సరిపోదని తేలడంతో కేంద్రం తరలిస్తారనే ఆందోళనకు ఆస్కారం ఏర్పడింది.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో సలహా సంఘాలేవి?




సిరిసిల్ల :రేషన్ బియ్యం, అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో నాణ్యతను పర్యవేక్షించేందుకు గతంలో ఆహార సలహా సంఘాలు పనిచేసేవి. గడిచిన మూడేళ్లుగా వాటి ఉనికే లేకుండా పోయింది. మూడంచెలుగా ఉండే కమిటీలు, కనుమరుగైనట్లుగానే భావిస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో రెండు రెవెన్యూ డివిజన్లు, 12 మండలాలు, సిరిస్లిల, వేములవాడ రెండు మున్సిపాలిటీల్లో ఆహార సలహా సంఘం కమిటీలు పని చేసేవి. మండల డివిజన్, జిల్లా స్థాయిలో సంఘాల కమిటీలు వేశారు. జిల్లా స్థాయిలో కలెక్టర్, డివిజన్ స్థాయిలో ఆర్డీవో, మండల స్థాయిలో తహసీల్దార్లు చైర్మన్లుగా ఉండేవారు. మండల స్థాయిలో ఎంపీపీ వైస్ చైర్మన్‌గా, జడ్పీటీసీ సభ్యుడితోపాటు ముగ్గురు మహిళా ప్రతినిధులు, వ్యవసాయ అధికారి, ఇద్దరు చొప్పున జర్నలిస్టులు, ఉపాధ్యాయులు, రైతులు, ఎంపీడీవో, డీలర్లు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధి, రాజకీయ పార్టీల నుంచి ఒక్కొక్కరు సభ్యులుగా ఉండేవారు. మూడు నెలలకు ఒకసారి మండల స్థాయిలో ఆరు నెలలకు ఒకసారి డివిజన్ స్థాయిలో సమావేశాలు నిర్వహించే వారు. ప్రస్తుతం ఈ సంఘాలను పట్టించుకునే వారు కరువయ్యారు. తహసీల్దార్లు, ధరణి రిజిస్ట్రేషన్లు, ఇతర పనుల్లో బిజీగా మారిపోయారు. దీంతో ఆహార సలహా సంఘాలు ఏర్పాటు చేయకపోవడంపై నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పేదలకు అందించే రేషన్ బియ్యం, అంగన్‌వాడీల్లో పౌష్టికాహారం, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, నాణ్యతా ప్రమాణాలు లేకుండా పోయాయనే విమర్శలు వస్తున్నాయి. ఎక్కడైనా నాణ్యత లోపాలు ఉంటే ఆహార సలహా సంఘం కమిటీ సభ్యులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేవారు. జిల్లాలో 1,74,050 రేషన్ కార్డులు ఉండగా 5 లక్షలకు పైగా లబ్ధిదారులు ఉన్నారు. వీరికి మరో సంవత్సర కాలం పాటు కేంద్రం ఉచిత బియ్యాన్ని పొడిగించింది. జిల్లాలోని 534 పాఠశాలలు, 52 వేల మంది పిల్లలకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు. సిరిసిల్ల, వేములవాడ ఏరియా ఆస్పత్రుల్లోనూ రోగులకు పౌష్టికాహారం అందజేస్తున్నారు. జిల్లాలో 587 అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలు, బాలింతలు, గర్భిణులకు సంబంధించి 35 వేలకు పైగా లబ్ధిదారులు ఉన్నారు. వీరికి కోడిగుడ్లు, పాలు పప్పు, కూరగాయలతో భోజనం అందిస్తున్నారు. సిరిసిల్ల జిల్లాలో ప్రధానంగా సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలతోపాటు మండల కేంద్రాల్లో నాసిరకం సరుకుల అమ్మకాలతో వినియోగదారులు నష్టపోతున్నారు. ప్రజలు నిత్యం వినియోగించే సరుకుల్లో ధర వ్యత్యాసానికి తోడు బ్రాండెడ్ కంపెనీల పేరుతోనే నకిలీ సరుకులు అమ్మకాలు జరుగుతున్నాయి. తూకాల్లో మోసాలు చోటు చేసుకుంటున్నాయి. వీటిపై నిరంతరం చర్చించే వీలు ఉన్నా ఆహార సలహా సంఘాలు లేకపోవడంతో మోసాలపై నియంత్రణ లేకుండా పోయింది.

# తీరనున్న గిరిజనుల దశాబ్దాల స్వప్నం

## రూ. 8.50 కోట్లతో మానాల -మర్రిమడ్ల రోడ్డు పనులకు శ్రీకారం

రుద్రంగి: గిరిజనుల దశాబ్దాల కల నెరవేరనున్నది. మానాల–మర్రిమడ్ల రహదారి పనులు ప్రారంభమయ్యాయి. రుద్రంగి, కోనరావుపేట మం డలాలను కలిపే ఈ రహదారిని ఏర్పాటు చేయాలని ఎన్నో ఏళ్లుగా అధికారులు, పాలకులను ప్రజలు కోరుతున్నా పట్టించుకోలేదు. దీంతో కాలినడకనే రాకపోకలు సాగించాల్సిన దుస్థితి ఏర్పడింది. ఎట్టకేలకు ప్రభుత్వం నిధులు విడుదల చేయడంతో పనులు ప్రారంభమయ్యాయి. ఇది పూర్తయితే రవాణా కష్టాలు తీరనున్నాయి. ప్రస్తుత బాల్కొండ నియోజకవర్గ పరిధిలో ఉన్న రుద్రంగి మండలంలోని ఉమ్మడి మానాలకు చెందిన ప్రజాప్రతినిధులు రోడ్లు, భవనాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి దృష్టికి రహదారి సమస్యను తీసుకువెళ్లారు. ఆయన స్పందించి రెండేళ్ల క్రితం రూ.8.50 కోట్లను మంజూరు



చేశారు. అటవీశాఖ అనుమతి రాక పనుల ప్రారంభానికి కొంత జాప్యం చోటుచేసుకుంది. తొలుత కేటాయించిన నిధుల్లో నుంచి అటవీశాఖకు రూ.2.78 కోట్లను చెల్లించాల్సి వచ్చింది. దీంతో మరో రూ.9 కోట్లు అవసరమని ఆర్అండ్‌బీ అధికారులు ప్రతిపాదనలు పంపగా కొద్ది రోజుల్లో నిధులు మంజూరు కానున్నాయని అధికారులు చెబుతున్నారు. అటవీశాఖ అనుమతి రావటంతో గత ఏడాది ఫిబ్రవరి 20న స్వయంగా మంత్రి ప్రశాంత్‌రెడ్డి ఉమ్మడి మానాలలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం సందర్భంగా మానాల–మర్రిమడ్ల రోడ్డు పనులకు కూడా భూమిపూజ చేశారు. ప్రస్తుతం పనులు చేపడు తుండటంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మార్గంలోని అటవీ ప్రాంతం నుంచి ఉన్న కచ్చా రోడ్డులో వర్షాకాలం మినహా మి గతా సమయాల్లో ద్విచక్ర వాహనాల రాకపోకలు అతి కష్టం మీద కొనసాగేవి. అయితే చాలా వరకు వాగులు, కోతకు గురైన ఎత్తైన ప్రాంతాల నుంచి ప్రయాణంతో ఎన్నో ఇబ్బందులు పడేవారు. కొన్ని సందర్భాల్లో ప్రమాదాలకు గురైన సంఘటనలున్నాయి. అయితే వర్షాకాలంలోచిను కు పడితే చాలు ఈ రహదారిలో వాహనాల రాకపో కలు అటుంచితే కనీసం బాటసారులు కూడా వెళ్లలేని పరిస్థితి ఉండేది.

# ఆదాయ వనరులపై నిర్లక్ష్యం

చేర్యాల:చేర్యాలలో మధ్యతరహా వ్యాపార సంస్థలు పదికి పైనే ఉన్నాయి. వాటి యజమానులు అప్పట్లో గ్రామపంచాయతీకైనా, మూడేళ్లుగా పురపాలక సంఘానికైనా పన్నులు చెల్లించటం లేదు. అనుమతులు లేకుండా ఏటా రూ.లక్షల లావాదేవీలు కొనసాగిస్తున్నారు. ఓ వ్యాపారి పాతికేళ్లుగా పన్ను చెల్లించడం లేదు. బల్దియా ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేయాల్సిన పాలక వర్గ సభ్యులు పట్టించుకోవటం లేదు. ఆదాయం లేకపోతే పట్టణాభివృద్ధి ఎలా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చేర్యాలకు జిల్లా సిద్దిపేట కాగా, అసెంబ్లీ నియోజకవర్గం జనగామలో ఉంది. పార్లమెంటు నియోజకవర్గ పరిధి భువనగిరి. చేర్యాల.. మూడు ముక్కలాటలా ఉంది. కొత్తగా ఏర్పడిన పురపాలక సంఘం ఆదాయాన్ని సమకూర్చే ప్రధాన వనరులపై సభ్యులు దృష్టి పెట్టడం లేదు. ఆస్తి, వాణిజ్యం, నల్లా పన్నులు ముఖ్యమైన ఆదాయ వనరులు. వీటన్నింటినీ సక్రమంగా నమోదు చేసి, సకాలంలో పన్నులు వసూలు చేస్తే నిర్వహణ ఖర్చులు పోను, ప్రజల అవసరాలు తీర్చేందుకు ప్రాధాన్య క్రమంలో అభివృద్ధి పనులు చేయవచ్చు. మున్సిపాలిటీలో సిబ్బంది కొరత ఉంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers**, (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**